సంపుటి: 1 | సంచిక: 209 | పేజీలు: 6 | వెల: 2/- https://yaadharthavaadhi.in సోమవారం, 27 ఫిబ్రవరి 2023
Circulated in: Hyderabad, Siddipet, Sircilla, Khammam, Karimnagar, Nizamabad, Jangaon, Warangal, Mahaboobnagar, Kurnool, Vijayawada, Rajahmundry, Vizag

మృత్యువుతో పోరాడి.. ప్రాణం విడిచి

ఆస్పత్రి చికిత్స పొందుతూ ప్రాణం విడిచిన విద్యార్థి ప్రీతి

తన కూతురిది ఆత్మహత్య కాదు..
హత్య అంటున్న ప్రీతి తండ్రి
న్యాయం జరిగే వరకు పోరాటం
చేస్తామన్న కుటుంబ సభ్యులు
సిట్టింగ్ జడ్జీతో విచారణ జరిపించాలని
జైభీమ్ సేన డిమాండ్

హైదరాబాద్ ఫిబ్రవరి 26 (యదార్థవాది) నిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న మెడికల్ విద్యార్థి ప్రీతి ప్రాణాలు విడిచింది. బుధవారాలు మృత్యువుతో పోరాడిన ప్రీతి చివరికి ప్రాణాలు కోల్పోయింది. ఫిబ్రవరి 26న రాత్రి 9 గంటల 10 నిమిషాలకు ప్రీతి తుదిశ్వాస విడిచిందని నిమ్స్ వైద్యులు వెల్లడించారు. తాయా శక్తులా ప్రయత్నించినా ప్రీతిని కాపాడలేకపోయామంటూ నిమ్స్ వైద్యులు విడుదల చేసిన ప్రకటనలో ఆవేదన వ్యక్తం చేశారు. ప్రీతిని బతికించేందుకు అన్ని విధాలుగా వైద్యులు ప్రయత్నించినా.. ఫలితం దక్కలేదు. వరంగల్ కేఎంసీలో సీట్ మొదటి సంవత్సరం చదువుతున్న వైద్య విద్యార్థిని ఈ నెల 21 సాయంత్రం ఇంజెక్షన్ తీసుకున్న అత్మహత్యకు యత్నించింది. అయితే అప్పటికే మత్తు బ్లార్సెస్ ఫెయిలయ్యాక్ కాగా మొదటి రోజు నుంచే ప్రీతి అరోగ్య పరిస్థితి విషమంగా ఉందని వైద్యులు చెప్పగా వస్తున్నారు. ఆమెను బ్రతికించేందుకు వైద్య బృందం

మిగతా 2లో..

ఢిల్లీ లిక్కర్ స్కామ్‌లో డిప్యూటీ సీఎం సిసోడియా అరెస్ట్

విచారణకు వచ్చిన సిసోడియాను అరెస్ట్ చేసిన సీబీఐ

తామందరం సిసోడియా వెంటే ఉన్నామన్న కేజ్రీవాల్

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26 (యదార్థవాది) ఢిల్లీ లిక్కర్ స్కాంలో నేడు అత్యంత కీలక పరిణామం చోటుచేసుకుంది. ఢిల్లీ ఉప ముఖ్యమంత్రి మనీశ్ సిసోడియాను సీబీఐ ఈ సాయంత్రం అరెస్ట్ చేసింది. ఇవాళ ఆయనను విచారణకు పిలిపించిన సీబీఐ అధికారులు... అనంతరం అరెస్ట్ చేస్తున్నట్టు తెలిపారు. సిసోడియాను ఇవాళ 8 గంటల పాటు ప్రశ్నించారు. సిసోడియా విచారణ, అరెస్ట్ నేపథ్యంలో ఢిల్లీలోని సీబీఐ కేంద్ర కార్యాలయం పరిసరాల్లో 144 సెక్షన్ విధించారు. కాగా, మనీశ్ సిసోడియాకు రేపు మధ్యాహ్నం అస్సిరకాల వైద్య పరీక్షలు నిర్వహించి, సీబీఐ ప్రత్యేక న్యాయస్థానంలో హాజరుపర్చనున్నారు. ఢిల్లీ ప్రభుత్వ నూతన మద్యం విధానం ఖరారు చేయడం వెనుక అక్రమాలు, అవినీతికి పాల్పడ్డారని, ఢిల్లీ లిక్కర్ కుంభకోణం జరగడానికి మార్గం సుగమం చేశారని సిసోడియాపై ఆరోపణలు ఉన్నాయి. సిసోడియాను అరెస్ట్ చేస్తారని అప్పట్లోనే ముందే తెలిసింది. సిసోడియా సైతం ఇదే భావనతో నేడు విచారణకు తరలివెళ్లారు. కొన్ని నెలల పాటు జైల్లో ఉండేందుకు తాను సిద్ధంగానే ఉన్నానని ఆయన ఇంతకుముందే పేర్కొన్నారు. దీనిపై సీఎం అరవింద్ కేజ్రీవాల్ స్పందిస్తూ... "దేవుడు నీకు అందగా ఉంటాడు మనీశ్. రాష్ట్రంలోని లక్షలాది పిల్లలు, వారి తల్లిదండ్రుల దీవనలు నీకు లభిస్తాయి. ఒకవేళ నువ్వు జైలుకు వెళ్లాల్సి వస్తే అది నీ దేశం కోసం, నీ సమాజం కోసమే జైలుకు వెళుతున్నట్టు అవుతుంది. జైలుకు వెళ్లడం తామేమీ కాదు. నీ వంటి మంచి వ్యక్తులకు అది శోభనిస్తుంది. త్వరలోనే జైలు నుంచి తిరిగి రావాలని దేవుణ్ని ప్రార్థిస్తాను. మేమందరం నీకోసం ఎదురుచూస్తుంటాము" అని ట్వీట్ చేశారు.



తెలంగాణలో ఇంటింటికి తెలుగుదేశం

ఎన్టీఆర్ భవన్ లో ఇంటింటికి తెలుగుదేశం కిట్లు కార్యక్రమాన్ని ప్రారంభించిన చంద్రబాబు

హైదరాబాద్ ఫిబ్రవరి 26(యదార్థ వాది) టీడీపీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటికి తెలుగుదేశం కార్యక్రమాన్ని పార్టీ అధినేత చంద్రబాబు ఎన్టీఆర్ భవన్‌లో ప్రారంభించారు. ఇవాళ్టి నుంచి తెలంగాణలో ఇంటింటికీ తెలుగుదేశం కార్యక్రమం ఇంటింటికీ తెలుగుదేశం కిట్లను చంద్రబాబు పంపిణీ చేశారు.తెలంగాణలోని ప్రతి ఒక్కరూ టీడీపీని గుండెల్లో పెట్టుకుంటారని టీడీపీ అధినేత చంద్రబాబు పేర్కొన్నారు. ఇక్కడికి వచ్చి చూస్తే తెలుగుదేశం పార్టీ ఎక్కడ ఉందో కనిపిస్తుందని చంద్రబాబు పేర్కొన్నారు. తెలంగాణ గడ్డపై ఎన్టీఆర్ టీడీపీని ఏర్పాటు చేశారని చంద్రబాబు తెలిపారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని కాపాడేందుకే టీడీపీని స్థాపించారని వెల్లడించారు. గత

మిగతా 2లో..

నేను చేరే పార్టీ కోసం వెతుకుతున్నాను: జేడీ

- రైతుల ఆత్మహత్యలపై బ్యాంకర్లు ఆలోచించాలి
- వచ్చే ఎన్నికల్లో విశాఖ నుండి పోటీ
- సీబీఐ మాజీ జేడీ లక్ష్మీనారాయణ

2లో..

శివమొగ్గలో నేడు విమానాశ్రయం ప్రారంభం

- కమలం ఆకారంలో విమానాశ్రయ టర్మినల్ నిర్మాణం
- ఈ ఏడాది కర్ణాటకలో ప్రధాని బిరోసారి పర్యటన

న్యూఢిల్లీ ఫిబ్రవరి 26(యదార్థవాది)ప్రధాని నరేంద్ర మోదీ నేడు శివమొగ్గ విమానాశ్రయాన్ని ప్రారంభించనున్నారు. కేంద్ర ప్రభుత్వం రూ.450 కోట్లతో శివమొగ్గ విమానాశ్రయాన్ని అభివృద్ధి చేసింది. శివమొగ్గ విమానాశ్రయానికి కమలం ఆకారంలో నిర్మించిన సరికొత్త టెర్మినల్ భవనం ప్రధాన ఆకర్షణగా నిలవనుంది. గంటకు 300 మంది ప్రయాణికులకు సేవలు అందించేలా ఈ టెర్మినల్ ను తీర్చిదిద్దారు. త్వరలో కర్ణాటక అసెంబ్లీ ఎన్నికలు జరగనున్న నేపథ్యంలో, బీజేపీ పెద్దలు తరచుగా రాష్ట్రంలో పర్యటిస్తూ వివిధ అభివృద్ధి పనులు ప్రారంభిస్తుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ ఏడాది కర్ణాటకలో ప్రధాని మోదీ పర్యటిస్తుండడం ఇది బిరోసారి. మోదీ రేపు శివమొగ్గ ఎయిర్ పోర్టును ప్రారంభించడంతో పాటు బెళగావిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నారు.

కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

- రోగి సహా ఐదుగురి మృత్యువాత
- అమెరికాలో నెవాడా సరిహద్దుల్లో కూలిపోయిన విమానం
- ప్రమాదం సమయంలో విమానంలో ఐదుగురు
- అందరూ మరణించారన్న అధికారులు

2లో..

ఘోర పడవ ప్రమాదం

43 మంది మృతి, 800 మందిని కాపాడిన సిబ్బంది

2 లో..

- ఎన్నికలకు ఏడాది మాత్రమే మిగిలి ఉందన్న ప్రియాంక
- కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయి నుండి బలోపేతం చేయాలని విజ్ఞప్తి

2లో..

కాంగ్రెస్‌కు కార్యకర్తల అండ ఉంది.. నేతలే నడుం బిగించాలి

ఉన్నారని ఈ సందర్భంగా ఆమె అనేక ఉదాహరణలను ప్రస్తావించారు. ఇక బార్బత అంతా నేతలపైనే ఉందని ఆమె కాంగ్రెస్ నేతలే జోష్టి సంపే ప్రయత్నం చేశారు. ప్రతిపక్షాల ఐక్యత విషయంలో కాంగ్రెస్ పై భారీగా అంచనాలు ఉన్నాయన్న ప్రియాంక గారీ. లోక్ సభ ఎన్నికలకు ఏడాది మాత్రమే మిగిలి ఉందన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ అన్నారు. ప్రతిపక్ష పార్టీల ఐక్యతపై భారీగా అంచనాలు ఉన్నాయని భావసారూపత గల ప్రతిపక్ష పార్టీలు, ప్రజలు టీజేపీకి వ్యతిరేకంగా ఏకమై పోరాడాలని పిలుపునిచ్చారు. ప్రతిపక్షాల ఐక్యతపై ప్రతి ఒక్కరిలోనూ అంచనాలు ఉన్నాయని, తమ పార్టీపైనే మరింత ఎక్కువగా ఉన్నాయని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ సందేశాన్ని, కేంద్ర ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలను సూచించారు. టీజేపీపై పోరాటం చేసే విషయంలో కార్యకర్తల్లో ధైర్యం ఉందని, దేశం కోసం దాన్ని ప్రదర్శించాల్సిన అవసరం ఉందని చెప్పారు. మండల స్థాయి నుంచి కాంగ్రెస్ సు బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు.

తెలంగాణలో... ఇంటింటికి తెలుగుదేశం

మొదటిపేజీ తరువాయి..

41 సంవత్సరాలుగా.. తెలుగు జాతి కోసం పని చేస్తున్న పార్టీ టీడీపీ అని చంద్రబాబు స్పష్టం చేశారు. పేదవాళ్ల సంక్షేమం కోసం పథకాలు అమలు చేసిన పార్టీ టీడీపీ అని చంద్రబాబు వెల్లడించారు. సంక్షేమ పథకాలు టీడీపీతోనే ప్రారంభమయ్యాయని గుర్తుచేశారు. పబ్లిక్, పట్నాలీ వ్యవస్థను రద్దు చేసి పేదవాడికి ఎన్టీఆర్ స్వాతంత్ర్యం అందించారని తెలిపారు. రైతుల కోసం భూమి శిస్తు రద్దు చేశారని వెల్లడించారు. మహిళలకు సాధికారత కల్పించింది ఎన్టీఆర్ అని గుర్తు చేశారు. తమ ప్రభుత్వం అధికారంలో ఉన్న సమయంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా హైదరాబాద్‌లో హాకీక పనులను కల్పించామని చంద్రబాబు వెల్లడించారు. "సైబరాబాద్ నిర్మించిన ఘనత టీడీపీదే. దేశంలో ఆర్థిక సంస్కరణలు తీసుకొచ్చిన తెలుగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని గుర్తు చేశారు. తెలుగుదేశం ఎక్కడ ఉంది అని ప్రశ్నించే వారికి ఖమ్మం సభ తర్వాత సమాధానం దొరికిందని చంద్రబాబు తెలిపారు. తెలుగువారు ప్రపంచంలో ఎక్కడ ఉన్నా వారికోసం టీడీపీ పని చేస్తుంది. యువ నాయకత్వాన్ని ప్రోత్సహించిన పార్టీ తెలుగుదేశం. సృష్టించిన సంపదను పేదవాళ్లకు అందించడమే లక్ష్యం. ప్రజల్లో ఉండాలనే సంకల్పం అందరూ తీసుకోవాలని తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబాబు నాయుడు కోరారు.

తాను చేరే పార్టీ కోసం.. వెతుకుతున్నాను : జెడి

విజయవాడ ఫిబ్రవరి 26(యదార్థవాది) విజయవాడలో తెలుగు రాష్ట్రాల బ్యాంకర్ల సదస్సు ముఖ్య అతిథిగా హాజరైన లక్ష్మీనారాయణ వచ్చే ఎన్నికల్లో వీశాఖ నుంచి పోటీ చేస్తానని వెల్లడి ఎంఏఫా పోటీ చేస్తానని వివరణ విజయవాడలో నిర్వహించిన ఏపీ, తెలంగాణ బ్యాంకు ఉద్యోగుల సమాఖ్య సదస్సుకు సీబీఐ మాజీ జేడీ పీవీ లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన రాజకీయ భవిష్యత్తుపై స్పష్టతనిచ్చారు. వచ్చే ఎన్నికల్లో వీశాఖ లోక్ సభ స్థానం నుంచి పోటీ చేస్తానని వెల్లడించారు. తన ఆలోచనలు, ఆశయాలకు అనుగుణంగా ఉన్న పార్టీ నుంచే పోటీ చేస్తానని స్పష్టం చేశారు. ఏ పార్టీ నుంచి పోటీ చేయాలనే విషయం ఇంకా ఓ నిర్ణయానికి రాలేదని తెలిపారు. తన ఆశయాలకు ఏ పార్టీ అనే కూలంగా లేకపోతే, స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేస్తానని తెలిపారు. ఇతర అంశాల పైనా లక్ష్మీనారాయణ స్పందించారు. రైతుల ఆత్మహత్యలపై బ్యాంకర్లు ఆలోచించాలని సూచించారు. రైతులకు, కౌలు రైతులకు వేర్వేరుగా రుణాలు మంజూరు చేసేందుకు బ్యాంకర్లు సహకరించాలని అన్నారు. దేశ ఆర్థిక వ్యవస్థను పరిష్కరించే సత్తా బ్యాంకర్లకే ఉందని స్పష్టం చేశారు. ఇక, ఏపీకి ప్రత్యేక హోదా, వీశాఖ ఉక్కు, రైల్వే జోన్ అంశాలపై కూడా లక్ష్మీనారాయణ తన అభిప్రాయాలను వెలిబుచ్చారు. ఏపీకి ప్రత్యేకహోదా ఇవ్వడం సహా, విభజన చట్టంలోని హామీలను నెరవేర్చాలని పేర్కొన్నారు. వీశాఖ ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ నిలుపుదల చేయాలని తెలిపారు. వీశాఖకు రైల్వే జోన్ ఇవ్వాలని అన్నారు.

కుప్పకూలిన ఎయిర్ అంబులెన్స్

అమెరికా,ఫిబ్రవరి 26(యదార్థవాది) అమెరికాలో విషాద ఘటన చోటుచేసుకుంది. నెవాడాలో ఓ ఎయిర్ అంబులెన్స్ కూలిన ఘటనలో ఐదుగురు దుర్మరణం పాలయ్యారు. రోగి కూడా మృత్యువాత పడినట్లు అధికారులు తెలిపారు. అమెరికాలో మంచు తుఫాను విజృంభిస్తోంది. ఈ కారణంగా విమానం ప్రయాణించేందుకు అనుకూల పరిస్థితులు లేకపోవడంతో ఈ ప్రమాదం జరిగినట్లు అంచనా వేస్తున్నారు. కాగా, నెవాడా సరిహద్దులోకి వచ్చేసరికి విమానం రాడార్ తో సంబంధాలు కోల్పోయింది. సెంట్రల్ లియోన్ కౌంటీలో ఈ ఘటన జరిగినట్లు తెలుస్తోంది. ప్రమాద సమయంలో ఎయిర్ అంబులెన్స్ విమానంలో పైలెట్, రోగి, రోగి సహాయకుడు, నర్సు, పారామెడికల్ సిబ్బందుడు ఉన్నారు. వీరందరూ ప్రాణాలు కోల్పోయినట్లు సెంట్రల్ లియోన్ కౌంటీ అధికారులు నిర్ధారించారు.

ఘోర పడవ ప్రమాదం

లోమ్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) ఇటలీ దేశంలో పెను విషాద ఘటన చోటు చేసుకుంది. ఇటలీ సముద్ర తీరంలో ఓ పడవ ధ్వంసమై.. 43 మంది వలసదారులు మృతి చెందారు. దేశ దక్షిణ తీరంలో వారి మృతదేహాలు అభ్యమైనట్లు ఇటాలియన్ కోస్ట్‌గార్డ్ పేర్కొంది. మృతుల్లో నెలల వయస్సున్న ఓ శిశువు కూడా ఉందని తెలిపింది. ఇక్కడి కాలాబ్రియాలోని తీర ప్రాంత పట్టణం క్రోటోన్ సమీపంలో.. అయోనియన్ సముద్రంలో 120 మందికిపైగా వలసదారులతో వెళ్తున్న పడవ ప్రమాదానికి గురైనట్లు మీడియాలో కథనాలు వెలువడ్డాయి. కోస్ట్ గార్డ్, సరిహద్దు పోలీసులు, అగ్నిమాపక సిబ్బంది పరస్పర సమన్వయంతో ముమ్మరంగా సహాయక చర్యలు చేపట్టాయి. ఈ ఘటనలో అదివారం ఉదయం నాటికి దాదాపు 800 మంది ప్రాణాలతో బయటపడినట్లు సహాయక చర్యలో పాల్గొన్న సిబ్బంది తెలిపారు. ఇంకా అనేకమంది బాధితుల ఆచూకీ లభ్యం కాలేదని, మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు వెల్లడించారు. అయితే, ఈ పడవలోని వలసదారులు ఎక్కడివారు బయల్దేరారు? ఏ దేశాలకు చెందినవారే? తెలియరాలేదు, కాగా, సోఫారణంగా కాలాబ్రియాకు చేరుకునే వలస నౌకలు.. టర్కీ, ఈజిప్టు తీరాల నుంచి వస్తుంటాయి. ఇటీవల టర్కీలో పెను భూకంపం సంభవించి 45వేల మందికిపైగా మరణించిన విషయం తెలిసిందే. టర్కీ వలసదారులేనా? అనేది తెలియాల్సి ఉంది.

ఉన్నప్పుడు ఇలా ఎందుకు చేశారు? అని ప్రశ్నించగా.. ఆ బాధితుడు ఏ రోజుకారోజు వైద్యులు హెల్త్ బులిటిన్ విడుదల చేస్తూ వస్తున్నారు. మొదట ఎంఏఫాలో వైద్యం అందించగా.. మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ నిమ్స్‌కు తరలించారు. అయితే.. నిన్నటి వరకు నొప్పికి స్పందించిన ప్రతీభో తరోజు ఎలాంటి స్పందన కనిపించట్లేదని తెలిపారు. ప్రతీభో బెయిన్ డెడ్ అయినట్లు చెప్పారు ప్రతీ తండ్రి తెలిపారు.

మూడు గంటల వరకు విధుల్లోనే..

జనగామ జిల్లా కొడకండ్ల మండలం ముంబ్రాయి గ్రామపంచాయతీ పరిధిలోని గిర్నితండా ప్రతీ స్వగ్రామం. ప్రతీ నవంబర్ 21న కాకతీయ మెడికల్ కాలేజీలో అనస్థీషియా డిపార్ట్‌మెంట్లో మొదటి సంవత్సరంలో జాయిన్ అయింది. మూడు నెలలుగా విధులు నిర్వహించింది. ఈ నెల 18న సెకండ్ ఇయర్ విద్యార్థి సైఫ్ తనను వేధిస్తున్నాడని ప్రతీ తల్లిదండ్రులకు చెప్పింది. తండ్రి నరేందర్ హైదరాబాద్‌లో ఏఎస్సైగా విధులు నిర్వర్తిస్తుండటంతో.. తనకున్న పరిచయాలతో పోలీస్ అధికారితో ఫోన్ ద్వారా ఫిర్యాదుకోసం సహకారం అందజేశారు. విషయం తెలుసుకున్న వెంటనే ఈ నెల 20న ప్రతీని వేధించిన సైఫ్‌ను కేఎంసీ హెచ్‌ఓడీ మహిళా ప్రొఫెసర్‌తో కౌన్సెలింగ్ ఇచ్చారు. ప్రతీ ఆత్మహత్య యత్నం చేసుకున్న రోజు నైట్ డ్యూటీలో ఉంది. తెల్లవారు జామున 3 గంటల వరకు విధులు నిర్వహించింది.

మట్టి ఆర్గాన్స్ ఫెయిల్యూర్..

మరోవైపు.. ప్రతీతో పోస్ట్ మార్టం నిర్వహించిన అనంతరం.. ఆమెను అంత్యక్రియల కోసం ఇంటికి తీసుకెళ్లకుండా..నేరుగా కేఎంసీకి తీసుకెళ్లి యోచనలో కుటుంబ సభ్యులు ఉన్నట్లు తెలుస్తోంది. ఆమె ఆత్మహత్య చేసుకున్న ప్రాంతంలోనే తమకు న్యాయం జరిగే వరకు పోరాటం చేస్తామని కుటుంబ సభ్యులు చెబుతున్నారు. ప్రతీది ఆత్మహత్య కాదని.. ముమార్టికి హత్యేనని ప్రతీ తండ్రి ఆరోపిస్తున్నారు. తన కూతురిని సైఫ్ హత్య చేశారని ఆరోపిస్తోన్న తండ్రి.. సైఫ్‌ను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నారు. అంతే కాకుండా.. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించిన హెచ్ఓడీని కూడా కఠినంగా శిక్షించాలంటున్నారు.

భయమేస్తోందమ్మా.. అంటూ అమ్మకు ఫోన్..

మరో వైపు ప్రతీ తండ్రి తన కూతురు ఆత్మహత్య చేసుకోలేదని ఆమెను హత్య చేశారంటూ ఆరోపిస్తున్నారు. తమకు న్యాయం జరిగే వరకు పోరాడుతాం అంటూ ఆవేదన వ్యక్తంచేశారు. ఇదిలా ఉంటే.. ఈ కేసులో పోలీసులు ఈనెల 24న వేధింపిన సైఫ్‌ను అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం పోలీసులు 14 రోజుల రిమాండ్ నిమిత్తం జైలుకు పంపించారు. ఈ క్రమం లో పలు విద్యార్థి సంఘాలు ప్రతీకి మద్దతుగా నిరసనలు రాబోలు నిర్వహించారు. ఈ క్రమంలోనే ఆత్మహత్యకు ముందు ప్రతీ తన తల్లితో మాట్లాడిన ఆడియో బయటకు వచ్చింది. అందులో తనకు భయమేస్తుంది.. నీనియర్లంతా ఒక్కటయ్యారని.. తనను ఏదైనా చేస్తారేమోనని.. భయపడుతూ తల్లికి తన బాధ పంచుకుంది.

భారీగా మోహరించిన పోలీసులు..

వారణాసిలో సతీసమేతంగా
పూజలు నిర్వహించిన రఘురామకృష్ణరాజు

వారణాసి, ఫిబ్రవరి 26(యదార్థవాది) నరసాపురం ఎంపీ రఘురామకృష్ణరాజు ఇవాళ ప్రముఖ పుణ్యక్షేత్రం వారణాసిలో పర్యటించారు. ఇక్కడి కాశీ విశ్వనాథస్వామి ఆలయాన్ని సతీసమేతంగా సందర్శించారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. దీనికి సంబంధించిన ఫొటోలను రఘురామ ట్విట్టర్ లో పంచుకున్నారు. "ఈ రోజు ఉదయం వారణాసిలో శ్రీ కాశీ విశ్వనాథ స్వామి వారిని దర్శించుకున్నాను. ఆ స్వామివారి ఆశీస్సులు మనందరిపై ఉంటాలని ప్రార్థించాను. వారణాసిని ఎంతగానో అభివృద్ధి చేసిన అందంగా తీర్చిదిద్దిన ప్రధాని నరేంద్ర మోదీ గారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుకుంటున్నాను" అని ట్వీట్ చేశారు.

ఏపీలో 2024 ఎన్నికల ఫలితాలపై
క్లారిటీ ఇచ్చిన మాజీమంత్రి బాలినేని

తిరుపతి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) రాష్ట్రంలో శాసన మండలి ఎన్నికల కోలాహలం నెలకొంది. మొత్తం 14 నియోజకవర్గాకు మార్చిలో పోలింగ్ జరుగనుంది. ఇందులో స్థానిక సంస్థల-9, గ్రాడ్యుయేట్ నియోజకవర్గాల-5 ఉన్నాయి. స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎన్నికల్లో అధికార వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ దూసుకెళ్లింది. ఏకగ్రీవ విజయాలను ఖాయం చేసుకుంటోంది. ఇప్పటికే ఉయిడు రోట్ల వైఎస్ఆర్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కడప, అనంతపురం, చిత్తూరు, నెల్లూరు, తూర్పు గోదావరి జిల్లాల్లో స్థానిక సంస్థల నియోజకవర్గాల్లో వైఎస్ఆర్సీపీ అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికకావడం ఖాయమైంది. ఈ నెల 24వ తేదీ తరువాత నామినేషన్ల పరిశీలన అనంతరం ఆయా నియోజకవర్గాల్లో అధికార పార్టీ అభ్యర్థులు మాత్రమే మిగిలారు. ఇక మిగిలిన స్థానాల్లోనూ ఏకగ్రీవ విజయాలను సాధించాలని వైఎస్ఆర్సీపీ అగ్రనాయకత్వం భావిస్తోంది. దీనికి అనుగుణంగా వ్యూహాలను రూపొందించుకుంటోన్నారు.ఇందులో భాగంగా- ఇవ్వాళ తిరుపతిలో వైసీపీ మంత్రులు భేటీ అయ్యారు. బైపాస్ రోడ్డులోని సీఎల్‌ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో జరిగిన ఈ సమావేశానికి ఉమ్మడి చిత్తూరు జిల్లాకు చెందిన మంత్రులు ఆర్ కే రోజా, పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, కే నారాయణ స్వామి, వైఎస్ఆర్సీపీ రీజినల్ కోఆర్డినేటర్ బాలినేని శ్రీనివాసుల రెడ్డి తదితరులు హాజరయ్యారు. ఈ సందర్భంగా బాలినేని కీలక వ్యాఖ్యలు చేశారు. రాయలసీమ పశ్చిమం, రాయలసీమ తూర్పు ప్రాంత నియోజకవర్గాల్లో పార్టీ అభ్యర్థులను గెలిపించే బాధ్యతను పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి తీసుకున్నారని, ఆయన సారథ్యంలో ఘన విజయం సాధిస్తామని అన్నారు. శాసన మండలి ఎన్నికల్లో వార్ వన్ సైడ్ కాబోతోందని వ్యాఖ్యానించారు. ఇదే తరహా ఫలితాలు 2024 సార్వత్రిక ఎన్నికల్లోనూ పునరావృతమౌతాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలో వైఎస్ఆర్సీపీ- రాష్ట్రంలోని అన్ని అసెంబ్లీ స్థానాలను క్లీన్ స్వీప్ చేస్తుందంటూ ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో ప్రతి బడుగు, బలహీనవర్గాల ప్రజలు సంతోషంగా ఉంటోన్నారని, అధికార పార్టీపై ఎలాంటి వ్యతిరేకత లేదని వ్యాఖ్యానించారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన 95 శాతం హామీలను అమలు చేశామని బాలినేని శ్రీనివాసుల రెడ్డి గుర్తు చేశారు. పోలింగ్ ను ఎదుర్కొనే ఎమ్మెల్సీ నియోజకవర్గాల్లోనూ తమ పార్టీ అభ్యర్థులు ఘన విజయం సాధిస్తారని పేర్కొన్నారు.

ఉద్యోగి చేసిన పనికి
చెప్పులు, చీపుర్లతో మహిళల వీరబాదుడు!

విజయవాడ, ఫిబ్రవరి 26 (యదార్థవాది) గన్నవరం సచివాలయం 3లో పనిచేస్తున్న సచివాలయ ఉద్యోగి చేసిన పాడు పని అతనికి మహిళలంతా కలిసి దేహ శుద్ధి చేసిన చేసింది. పెళ్లి పీటలు ఎక్కాల్సిన ఒక యువకుడికి తీరని వేదన మిగిల్చింది. ఇంతకీ గన్నవరం సచివాలయం ఉద్యోగి ఏం చేశారంటే.. గన్నవరం సచివాలయం మూడు లో ఈడ్పుగంటి రాంబాబు గ్రామ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ గా పని చేస్తున్నారు. అదే సచివాలయ పరిధిలో వాలంటీర్ గా పనిచేస్తున్న యువతికి ఫోన్ చేసిన జిల్లా అగిరిపల్లి మండలం చొప్పదుపెట్లకు చెందిన యువకుడితో వివాహం నిశ్చయమైంది. ఈ నెల 22వ తేదీన వారి పెళ్లి జరగాల్సి ఉండగా ఇరు కుటుంబాలు పెళ్లి ఏర్పాటు చేసుకుంటున్న క్రమంలో తెల్లారితే పెళ్లి అనగా, పెళ్లి రద్దు చేసుకుంటున్నట్లు వరుడు కుటుంబం నుండి వారికి కబురు అందింది.దీంతో వరుడుతో పాటు కుటుంబ సభ్యులందరూ ఒక్కసారిగా షాక్ తిన్నారు. ఎందుకు వరుడు కుటుంబం పెళ్లి రద్దు చేసుకుంటే అన్నది అర్థం కాక తల బాదుకున్నారు. అప్పి వరుడి కుటుంబాన్ని అరా తీయడంతో షాకింగ్ విషయం బయటకు వచ్చింది. పెళ్లికి మూడు రోజుల రాత్రి పనిగట్టుకుని మరి వరుడు దగ్గరకు వెళ్లిన సచివాలయ ఉద్యోగి రాంబాబు తాను వరువు ప్రేమించుకుంటున్నామని, తమకు అడ్డు రావద్దని వరుడి కాళ్లకు పడి వచ్చాడు. దీంతో వరుడు పెళ్లి నో అనేశాడు. ఈ కారణంగానే వరుడి కుటుంబం వివాహాన్ని రద్దు చేసుకుంది.ఇక ఇదే విషయాన్ని వారు వరువు కుటుంబంతో చెప్పడంతో ఆగ్రహంతో ఊగిపోయిన వరువు కుటుంబ సభ్యులు గ్రామ వెల్ఫేర్ మరియు ఎడ్యుకేషన్ అసిస్టెంట్ రాంబాబుని పట్టుకుని చెప్పులు, చీపుర్లతో దేహ శుద్ధి చేశారు. ఒక అడుపిల్ల జీవితం నాశనం చెయ్యటానికి సిగ్గు మనసు ఎలా వచ్చిందిరా అంటూ బాది పారేశారు. అనంతరం పోలీసులకు సమాచారం అందించి అప్పగించారు. తమ కుమార్తె వివాహాన్ని చెడగొట్టిన రాంబాబు పై కఠిన చర్యలు తీసుకోవాలని వరువు కుటుంబ సభ్యులు పోలీసులను డిమాండ్ చేస్తున్నారు.

చైనా తీరుపై అమెరికా
సరికొత్త అనుమానాలు

పుతిన్‌కు డెడ్లీ వెపన్స్

వాషింగ్టన్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) రష్యా-ఉక్రెయిన్ మధ్య రోజులు తరబడి హోరాహోరీగా యుద్ధం కొనసాగుతోంది. ఈ నెల 24వ తేదీతో ఈ యుద్ధానికి ఏడాది పూర్తయింది. ఇన్ని రోజులుగా నిరాటంకంగా ఈ రెండు దేశాలు తలపడుతూనే వస్తోన్నాయి. నువ్వా-నేనా అన్నట్లు సాగుతున్న ఈ పోరులో ఉక్రెయిన్‌లోని పలు నగరాలు ధ్వంసం అయ్యాయి. పంరంరదిమంది ప్రాణాలు కోల్పోయారు. అదే స్థాయిలో అస్తినష్టం సంభవించింది. అయినప్పటికీ ఏ దేశం కూడా వెనక్కి తగ్గట్లేదు. ఉక్రెయిన్ పై యుద్ధానికి దిగిన రష్యాను పాశ్చాత్య దేశాలన్నీ బహిష్కరించాయి. ఆర్థిక, వాణిజ్య, దౌత్య... ఇలా అన్ని రకాల సంబంధాలను తెంచుకున్నాయి. రష్యాపై అనేక ఆంక్షలను కూడా విధించాయి. సివిధాజలను జారీ చేశాయి. అదే సమయంలో ఉక్రెయిన్ కు అండదండలను ప్రకటించాయి ఆయా దేశాలన్నీ. భారీగా యుద్ధ సామాగ్రిని అందజేస్తోన్నాయి. రష్యా దాడిలో ధ్వంసమైన నగరాలను పునరుద్ధరించడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్నీ ప్రకటించాయి. తాజాగా- రష్యా, చైనా సంబంధాలపై అమెరికా సరికొత్త అనుమానాలను వ్యక్తం చేస్తోంది. రష్యాకు చైనా అత్యంత ప్రమాదకరమైన ఆయుధాలను సరఫరా చేస్తోందని భావిస్తోంది. దీనికి తగిన సాక్ష్యాధారాలను కూడా సేకరించినట్లు అమెరికా సెంట్రల్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ డైరెక్టర్ విలియం బర్న్స్ చెప్పారు. ఉక్రెయిన్ లో మరింత విధ్వంసం, నరమేధాన్ని సృష్టించడానికి రష్యాకు చైనా పలు రకాల డెడ్లీ వెపన్స్ ను అందిస్తోందని, ఈ విషయాన్ని తాము బలంగా నమ్ముతున్నామన్నారు.

అసమర్థ, పాలనా అనుభవం లేని
ముఖ్యమంత్రితో సమస్యలు: లోకేశ్

తిరుపతి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) అసమర్థ, పాలనా అనుభవం లేని ముఖ్యమంత్రితో సమస్యలు ఎదురవుతున్నాయని టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ధ్వజమెత్తారు. వరాకాలంలో కనీస అంచనాలు లేకుండా జగన్ ప్లాన్స్‌లో పడుకోవడం వల్ల అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయి 60 మందిని పొట్టన పెట్టుకున్నారని ఆరోపించారు. కాకోచేలు కొట్టుకుపోయి ఏడాది అవుతున్నా... ప్రభుత్వం శాశ్వత పరిష్కారానికి గడువు కేటాయించకపోవడం దారుణమన్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే సమస్యను శాశ్వతంగా పరిష్కరిస్తామని... కాకోచేలు నిర్మిస్తామని హామీ ఇచ్చారు.తెలుగు యువత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర :నారా లోకేశ్ చేపట్టిన యువగళం యాత్రకు మద్దతుగా తెలుగు యువత ఆధ్వర్యంలో సైకిల్ యాత్ర చేపడుతున్నట్లు రాష్ట్ర కార్యదర్శి లింగారెడ్డి చెప్పారు. మార్చి 7వ తేదీ నుంచి మూడు రోజులపాటు అనంతపురం నుంచి కదిరి మీదుగా మదనపల్లి వరకు సాగుతుందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ప్రజలను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రతి జనవరికి జాబ్ క్యాలెండర్ విడుదల చేస్తానన్న ముఖ్యమంత్రి జగన్ నిరుద్యోగులకు ఏం సమాధానం చెబుతారని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిరుద్యోగులు ఇబ్బందులు పడుతున్నారనిఆందోళన వ్యక్తం చేశారు. అన్న క్యాంటీన్లు నుంచి టిడ్కో ఇళ్ల వరకు ప్రజలకు చెందాల్సిన అంశాలను దూరం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. తప్పుడు హామీలతో అధికారంలోకి వచ్చి ప్రజలను మోసం చేశారన్నారు. సైకిల్ యాత్ర ద్వారా ప్రజల్లో చైతన్యం కల్పించి రానున్న ఎన్నికలలో ఈ ప్రభుత్వానికి తగిన బుద్ధి చెబుతామని హెచ్చరించారు. సైకిల్ యాత్రలో వైసీపీ వైఫల్యాలను ఎండగడతామని తెలిపారు.

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో ప్రాణాలు సైతం లెక్కచేయ కుండా ఉద్యమనికి ఊపిరిగా నిలిచిన ఉమ్మడి రంగారెడ్డి జిల్లా తెలాసు మాజీ అధ్యక్షులు ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక విద్యా మౌలిక సదుపాయాల కార్పొరేషన్ వైస్చైర్మన్ గా ఆ...శాశ్రే వన్ని తీసుకొమువల్సి ముఖ్యమంత్రి కేసీఆర్ అదుగు జాడల్లో నడుస్తూ ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తున్న తెలంగాణ రాష్ట్ర బదుగు బలహీన వర్గాల నేత ప్రసుత భారత రాష్ట్ర సమితి రాష్ట్ర కార్యదర్శి గొడ సంక్షేమ సంఘం అధ్యక్షులు బీసీ సమితి రాష్ట్ర అధ్యక్షులు బహుజన ఉద్యమ నాయకుడు నాగేందర్ గౌడుకు అవకాశం ఇచ్చి మండలికి పంపించాలని కోరిన బీసీ సమితి రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు చంద్ర శేఖర్ గౌడ్.కార్యక్రమంలో గౌడ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు యంగలి గోపి గౌడ్ రాజేంద్రనగర్ మండల బీసీ సమితి అధ్యక్షులు జయ ప్రకాష్ చారి బిసి నాయకులు శ్రీనుముదిరాజ్ మహేష్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

బొజ్జగుడెం బిఆర్ఎస్ నేతల సమావేశం

అనంతగిరి, ఫిబ్రవరి 26. (యదార్థవాది) : మండల పరిధిలోని బోజ్జగూడెం తండా గ్రామంలో బిఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భూక్యా రవి అధ్యక్షతన జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో గుగులోతు శ్రీనివాస్ మండల యాస్ టి సెల్ అధ్యక్షులు మాట్లాడుతూ కోరాడ శాసన సభ్యులు బొల్లం మల్లయ్య యాదవ్ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తున్నారని చెప్పారు. ఎమ్మెల్యే చేస్తున్న కార్యక్రమాలు గ్రామ గ్రామాన చేస్తున్న పలు అభివృద్ధి గురించి కార్యకర్తలకు నాయకులకు చెప్పడం జరిగింది.అందరు సమిష్టిగా పని చేసి ప్రజల ముందుకు సంక్షేమ కార్యక్రమాలు గురించి వివరించాలని గత ప్రభుత్వంలో ఎవరు చేయని రీతిలో మరెక్కడ లేని సంక్షేమ పథకాలు తెలంగాణలో కేసీఆర్ ప్రభుత్వం చేస్తోంది అని కొనియాడారు.ఈ సమావేశంలో సర్పంచ్ బాణవతు వెంకటేశ్వర్లు, సలహాదారులు, గుగులోతు వాసు,మదూస్ యం సీ వైస్ఎం, భూక్యా భిక్షం,పాసుగోతు రాధాకృష్ణ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

సెల్ ఫోన్ వద్దు చదువే ముద్దు

సంగారెడ్డి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : భావి భారత నిర్మాణంలో యువత భాగస్వామ్యం తప్పని సరి అని మాన బిన్ ఫౌండేషన్ చేర్మన్ ఎం ఎ ముఖీం అన్నారు. అదివారం సదాశివపేట పట్టణంలో భవిత ఆంగియర్ కలాశాల 2023 భవిత టాలెంట్ టెస్టును మాన బీన్ ఫౌశ్శీ%డేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ టాలెంట్ టెస్టులో వివిధ మండలకు చెందిన 10వ తరగతి విద్యార్థులు 800 మంది పాల్గొన్నారు. తల్లి తండ్రుల ఆశయాలకు అనుగుణంగా విద్యార్థులు తమ చదువులు కొనసాగించాలన్నారు. ప్రస్తుతం చదువుల్లో పోటీ తత్వం అధికంగా ఉందని ప్రతి విద్యార్థి ప్రతి సబ్జెక్టులో 100 శాతం మార్కులు సాధించాలన్నారు. గురువులు సూచించిన మార్గాలను విద్యార్థులు అనుసరించాలని తెలిపారు. విద్యార్థులు ఉన్నత శిఖరాలకు అధిరోహిస్తే గురువులకు ఇచ్చే భాహుమనమని అన్నారు.సదాశివపేట మునిసిపల్ కొందాపూర్ మెమిస్సెట్ మర్రుల మండలలకు చెందిన 62 పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు. టాలెంట్ టెస్టు ఉత్తమ ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు నగదు పరితోషాలను అందించారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇలియాజ్, ఎండి ఉస్మాన్ రమేష్ సత్తెయ్యా యాదవ్ కళాశాల ప్రిన్సిపాల్ బాలాజీ సిబ్బంది తది తరులు పాల్గొన్నారు.

వేములవాడలో వాహనాల తనిఖీలు

నెంబర్ ప్లేట్ లేని పలు వాహనాలకు జరిమానాలు



వేములవాడ, ఫిబ్రవరి 26 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా, వేములవాడ రూరల్ మండల పరిధిలో పలు గ్రామాలలో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల మేరకు వేములవాడ రూరల్ ఎస్.ఐ నాగరాజు ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్.ఐ నాగరాజు మాట్లాడుతూ నెంబర్ ప్లేట్ లేని వాహనాలపై జరిమానాలు విధించటం జరిగిందని, ప్రతీ ఒక్కరు విధిగా సరైన నెంబర్ ప్లేట్ లను బిగించాలని,హెల్మెట్ కూడా తప్పకుండా ధరించాలని,రోడ్డు భద్రత నియమాల పై ప్రతీ ఒక్కరి కి అవగాహన ఉండాలని,రోడ్డు నియమాలు పాటించటం వల్ల మీకు,ఎదుటి వ్యక్తి కి ఇబ్బంది కలగదని, కారులో ఏసీ కూలింగ్ కోసం బ్లాక్ కూలింగ్ పేపర్ వేస్తున్నారని, కూలింగ్ బ్లాక్ పేపర్ వల్ల ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని అట్టి వారికి కూడా జరిమానా విధించటం జరుగుతుందని బ్లాక్ పేపర్ వేయవద్దని రూరల్ ఎస్సై నాగరాజు సూచించారు.

తిరుపతి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి ప్రకాశం, నెల్లూరు, చిత్తూరు జిల్లా పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి పేర్లాటి శ్యాంప్రసాద్ రెడ్డి, ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అభ్యర్థి పర్వతనేని చంద్రశేఖర్ రెడ్డిల విజయమే లక్ష్యంగా భారీ మెజారిటీ ధ్యేయంగా పి.ఎల్.ఆర్ కన్వెన్షన్ సెంటర్ లో ఉమ్మడి చిత్తూరు జిల్లా నాయకులు సమావేశమయ్యారు. ఈ సమావేశంలో కార్యచరణ ప్రణాళికపై చర్చించారు.ఈ కార్యక్రమంలో తిరుపతి జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ అధ్యక్షులు నేదురుపల్లి రామ్ కుమార్ రెడ్డి, డిప్యూటీ సీఎం నారాయణ స్వామి, పార్టీ రీజనల్ కో ఆర్డినేటర్ బాలినేని శ్రీనివాస రెడ్డి, రాష్ట్రఅటవీశాఖాభివృద్ధి శాఖా మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, పర్యాటక శాఖా మంత్రి ఆర్కే రోజా, ప్రభుత్వ విప్ చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి శాసనసభ్యులు బియ్యపు మధుసూదన్ రెడ్డి, కె.ఆదిమూలం, పెద్దిరెడ్డి ద్వారకనాథరెడ్డి మరియు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

ఐచ్చన్నపేట, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : ఐచ్చన్నపేట మండల కేంద్రంలో జెడ్పి ఎస్ఎస్ పరషత్ ఉన్నత పాఠశాలలో 1993-1994 విద్యా సంవత్సరంలో పదోతరగతి చదివిన విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా గురువులతో పాటు విద్యార్థులు అనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకొని ఆత్మీయంగా పలుకరించుకున్నారు.29 ఏళ్ళ తరువాత బాల్యమిత్రులు ఒక చోట కలుసు కోవడం సంతోషంగా ఉందని పలువురు విద్యార్థులు అనందాన్ని వ్యక్తం చేశారు. విద్యార్థులు ఉన్నత స్థానంలో గౌరవాన్ని పొందినప్పుడే ఉపాధ్యాయులకు పూర్తి గుర్తింపు లభిస్తుందని, విద్యార్థుల ఉన్నతిని తెలుపుతుంటే చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. గురువులు చూపించిన సన్మార్గంలో నడిచి ప్రస్తుతం ప్రతి విద్యార్థి వివిధ వృత్తుల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కొనసాగుతూ అనంద జీవితాన్ని గడుపుతున్నట్లు పేర్కొన్నారు. విద్యార్థుల ప్రేమకు ఉపాధ్యాయులు అభినందనలు తెలిపారు. అనంతరం ఈ కార్యక్రమానికి హాజరైన గురువులను విద్యార్థులు సన్మానించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఉప్పలోజు బ్రహ్మచారి, అంజనేయులు, హరి శంకర్,మంచాలవెశ%శీ%కటయ్య, బాలే రెడ్డి, సుదర్శన్, నరసింహారెడ్డి, గట్టు రామచందర్రం, కూరెళ్ల మల్లారెడ్డి, బాలయ్య, చలపతి, విద్యార్థులు ఐచ్చన్నపేట ఏఏసిఎస్ ప్రిన్సిపల్ పూర్ణచందర్, గుర్రపు బాలరాజు, సందెల బాలసిద్దులు, కోదూరి మహాత్మాగాంధి, ఎండి సమయుద్దిన్, రామదాసు, నరసింహులు, తంగళ్ళపల్లి రవీందర్, సందెల సతీష్ కుమార్, యాకూబ్, విద్యార్థినులు రజిని, నికిత్ సుల్తాన,సిల్లి ఉపేంద్ర వీరితోపాటు 60 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

మానవ సమాజానికి మార్గ దర్శకుడు

బాలాపూర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : సంత్ సేవాలాల్ తాను చూపించిన సన్మార్గంతో కేవలం బంజారాలకే కాదు యావత్ సమాజానికి ఆదర్శ ప్రాయుడయ్యాడని బడంగ్ పేట్ కార్పొరేటర్ దదిగే శంకర్ అన్నారు. అదివారం గుర్రం గూడ బంజారా అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు కొర్ర మహిపాల్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన సంత్ సేవాలాల్ జయంతి ముగింపు సభలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బంజారా జాతిని మంచి మార్గంలో నడిపించేందుకు సేవాలాల్ మహారాజ్ గా మారారని, ఆయన మార్గంలో అందరూ నడవాలని కోరారు. గుర్రం గూడ బంజారా లకు తన సహాయం ఎప్పుడూ ఉంటుందని ఆయన తెలిపారు.ఈ సందర్భంగా వివిధ రంగాలకు చెందిన బంజారా నాయకులు మాట్లాడుతూ మూఢ నమ్మకాలను నమ్మకూడదని, ఆనాడే చెప్పిన గొప్ప సంఘ సంస్కర్త అని, ముందు తరాలకు ఉపయోగపడే అనేక కార్యక్రమాలు చేపట్టి అనుసరించారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం సంత్ సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ గుర్రం సాయి కిరణ్ రెడ్డి, మీర్పేట్ కార్పొరేటర్ ఇంద్రావత్ రవి నాయక్, కమిటీ సభ్యులు కె శంకర్ నాయక్, సోహన్ నాయక్, శ్రీరామ్ నాయక్, పాండు నాయక్, మోహన్ నాయక్, గణేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

పాలకుర్తిలో.. సేవాలాల్ గుడి నిర్మాణానికి పూజ

హాజరైన గిరిజన శాఖ మంత్రి ఎమ్మెల్యేలు

పాలకుర్తి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : బంజారా ఆరాధ్య దైవం సేవాలాల్ మహారాజ్ గుడికి, మేర మా యాడి గుడి, వారి ఆత్మగౌరవ భవనానికి భూమి పూజ, శంకుస్థాపన చేసిన రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, గిరిజన సంక్షేమ, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్, మహబూబాబాద్ ఎంపీ మాలోత్ కవిత, ఎమ్మెల్యేలు శంకర్ నాయక్, మక్తి రెడ్డి యాదగిరి రెడ్డి, జడ్పీ చైర్ పర్సన్ అంగోత్ బింద, మాజీ ఎంపీ సీతారం నాయక్ పాల్గొన్నారు, అంతకుముందు పాలకుర్తి చౌరస్తా నుండి గుడి నిర్మించే స్థలం వరకు బంజారాల సంప్రదాయ పాటలు, నృత్యాలతో భారీ ర్యాలీ నిర్వహించారు. లంబాదా గిరిజనులతో కలిసి కడం కలిపి, నృత్యం చేసిన మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు ట్రాక్టర్, తీపు ఇతర వాహనాల్లో అలంకరించి ఊరేగింపుగా తరలి వెళ్లిన బంజారాలు ర్యాలీ వల్ల కిలోమీటర్ మేర నిలిచిపోయిన ట్రాఫిక్. అనంతరం బహిరంగ సభ జరిగింది. ఈ సభలో పలువురు గిరిజన ఉద్యోగులు, ప్రముఖులు వివాశాలు ప్రకటించారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రీతి కోలుకోవాలని హూజులు, ప్రార్థనలు చేశారు ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరైన మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ పాలకుర్తి, గిరిజన లంబాదీలకు సుదినం 284 ఎండ్ల కింద పుట్టిన సేవాలాల్, మేర మా గుడి నిర్మాణానికి రెండు కోట్లతో పూన కోవడం అదృష్టం. మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు వేల కోట్ల రూపాయలతో పాలకుర్తిని అభివృద్ధి చేస్తున్నారు. సీఎం కెసిఆర్ అంటుంటారు ఎర్రబెల్లి దయాకర్ రావు కు పాలకుర్తి అంటే ఆయనకు అతి ఇష్టం అని 24 గంటలు పాలకుర్తి ని, ఇక్కడి ప్రజలను అంటి పెట్టుకొని ఉంటారు. ఈ కార్యక్రమంలో నియోజవర్గం సహా, వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన లంబాదా గిరిజనులు, మహిళలు చేలదిగా వచ్చారు. అనంతరం వాళ్ళందరికీ మధ్యాహ్న భోజనాలు ఏర్పాటు చేసిన మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు మంత్రి సత్య వతి రాథోడ్, ఎంపీ, ఎమ్మెల్యేలు, గిరిజనులతో కలిసి భోజనం చేశారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే

కోరుకొండ, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : సీతానగరం మండలంలో ఇటీవల మృతి చెందిన వారి కుటుంబాలను, ప్రమాదంలో గాయపడిన వారిని ఆదివారం రాజానగరం శాసనసభ్యులు జక్కంపూడి రాజా పరామర్శించారు.. కూనవరం గ్రామం సీతానగరం మండలం కూనవరం గ్రామ ఎం.పీ.టీ.సీ నల్లమోళ్ళు భాస్కర్ అమ్మమ్మ మేంద్రు కొండమ్మ ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీతానగరం మండలం కూనవరం గ్రామం నందు నందూరి సుబ్బారావు గారి భార్య పాపమ్మ ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబసభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రఘుదేవపురం గ్రామంలో పరామర్శలు సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన మిసిని రాంబాబు ఇటీవల కాలంలో జరిగిన యాక్సిడెంట్లో గాయాలయ్యి నాలు హాస్పిటల్ నందు ఆపరేషన్ జరిగి ఇంటి నందు విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను జక్కంపూడి రాజా పరామర్శించి ధైర్యంగా ఉండి, డాక్టర్లు సూచించిన మేరకు విశ్రాంతి తీసుకోవాలన్నారు. సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన ఉమ్మడిశెట్టి సురేష్ పాము కాటుకు గుర్తి అనుపత్రి నందు చికిత్స పొంది ఇంటి యందు విశ్రాంతి తీసుకుంటున్న ఆయనను పరామర్శించారు. సీతానగరం మండలం రఘుదేవపురం గ్రామానికి చెందిన పసలపూడి రామయ్య,మల్లెమొగ్గల రమ్యవతి,నల్ల పాపమ్మ ఇటీవల కాలంలో మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సీతానగరం గ్రామంలోనూ పరామర్శలు సీతానగరం గ్రామంలోఇటీవలమృతి చెందినకంచుమాకు,బందారు ముత్యాలమ్మ,కిలపర్తి సింహాచలం,చేకూరి దుర్గా రావు,పేరపు రత్నావతి,అప్పన్నకొండ వెంకన్న బాబు,గొంతెన సత్యనారాయణ,మల్లెటి సత్యవతి,బలా గౌతం, మేదా రాజు వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. సింగవరం గ్రామంలో సీతానగరం మండలం సింగవరం గ్రామానికి చెందిన తాటి సత్యనతి, ఎం.అనంతలక్ష్మి,వనకా అప్పల నర్సమ్మ, ఇటీవల కాలంలో మృతి చెందడం వలన వారి యొక్క కుటుంబ సభ్యులు పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు ఈ కార్యక్రమంలో గంటాశ్రీను,డాక్టర్బాబు,ఎంపీపీ గుర్రాల జోష్న,కారుటూరి హరిబాబు,నుజే రాజు,గడ్డె త్రిమూర్తులు, కొంద్రు ముత్యాలు,ప్రసాద్ రాజు,కోయిల రాజు,సురేష్రాజు,యర్రంశెట్టిబాబులు,చెరుకూరి(శ్రీనివాస పాల్,మట్టకాపు, చింతలపూడి వీరబాబు,ద్వారపూడి రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

రాజన్న సిరిసిల్ల జిల్లా, బోయినపల్లి మండలంలోని బూరుగుపల్లి గ్రామంలో ఆదివారం బోయిన వేణు యాదవ్-పాలిటి వివాహవిందు వేడుకల్లో 2008-2009 పదవ తరగతి బ్యాచ్ మిత్రులు పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమం లో ఆత్మీయ స్పర్శంద సంస్థ అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, బోయిన హరీష్ యాదవ్, మాదిపెట్టి రాజశేఖర్, పెడుక నరేష్,మహేశ్ నరేష్,తదితరులు పాల్గొన్నారు.

-బోయినపల్లి, ఫిబ్రవరి 26 (యదార్థవాది)

దేవాలయానికి 10 లక్షలు మంజూరు

బ్రాహ్మణ సంఘం ప్రతినిధులకు మంత్రి శ్రీనివాస్ గౌడ్ హామీ

మహబూబ్ నగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) పిల్లలమర్రి రోడ్డులో ఉన్న కాటన్ మిల్ యాజమాన్యం కరెంట్ బిల్ చెల్లించకపోవడంతో అక్కడ ఉన్న వెంకటేశ్వర స్వామి దేవాలయానికి విద్యుత్ సరఫరా నిలిచి నిత్య పూజలకు ఇబ్బంది తలెత్తింది. శనివారం రాత్రి పూజారులు మంత్రి డాక్టర్ వి శ్రీనివాస్ గౌడ్ దృష్టికి విషయం తీసుకువచ్చారు. వెంటనే స్పందించినమంత్రి 24గంటల్లోవిద్యుత్సరఫరా పునరుద్ధరించ డంతో పాటు బోర్, గోశాలకు పెద్దతో సహా దేవాలయం అభివృద్ధికి రూ.10లక్షలు ఇవ్వనున్నట్లుతెలిపారు.పూజారులు ఎలాంటి ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసానిచ్చారు. అదిగన వెంటనే క్షణాల్లో తమ సమస్య తీర్చినందుకు మంత్రికి బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు రాఘవేందర్ శర్మ, శ్రీకాంత్ శర్మ, సహా పలువురు పూజారులు కృతజ్ఞతలు తెలిపారు.

చికిత్స కోసం.. ట్రాక్టర్ యూనియన్ సాయం

మదనాపురం, ఫిబ్రవరి 26 (యదార్థవాది) మదనాపురం మండలంలోనీ నెల్లిడి తాండాకు చెందిన ట్రాక్టర్ యునియన్ సభ్యులు వర్క ఐజి నాయక్ అనారోగ్య బారిన పడి మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని శ్రీకృష్ణహాస్పిటల్లోచికిత్స పొందుతున్నాడు. గ్రామంలోని సభ్యులందరూ ఐజి నాయక్ చికిత్స కోసం రొదవ చూపాలని భావించి యూనియన్ తరపున ఆదివారం 28, 500 రూపాయలను అందించారు.కార్యక్రమంలో నెల్లిడి ట్రాక్టర్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గాన్ని అభినందించిన ఎమ్మెల్యే

కాప్రా, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : చర్లపల్లి డివిజన్ లోని సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఫేజ్-2 నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకారానికి ముఖ్య అతిథిగా ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి హాజరైన అనంతరం ఆయన మాట్లాడుతూ హాతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. కాలనీ సమస్యల పరిష్కారం కోసంనా వంతుగా కృషి చేస్తానా వంతుగా సహాయ సహకారాలు అందిస్తాను తెలిపారు. అదేవిధంగా కాలనీలో నెలకొన్న త్రాగు నీరు, విద్యుత్ సమస్యల గురించి ఎమ్మెల్యే కు తెలుపగా వెంటనే సంబంధిత అధికారులకు ఫోన్ ద్వారా తెలియజేసి పరిష్కరిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి, గడ్డం రవికుమార్, గరిక సుధాకర్, లేళ్లకుల రఘువీర రెడ్డి,సోనియా గాంధీ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాజారత్నం, జనరల్ సెక్రెటరీ ముత్యాల కరుణాకర్, కోశాధికారి చెరుకు వెంకటేష్, ఉపాధ్యక్షులు మురళి, సంయుక్త కార్యదర్శి ఎస్ విక్రమ్, గౌరవ అధ్యక్షులు కొండ సత్యనారాయణ గౌడ్,నాసగోనివరశురాం గౌడ్, ముఖ్య సలహాదారులు జగన్ నాయక్, సురేందర్ రెడ్డి, శ్రీపాల్,మల్లేష్, వెంకటేష్ వివిధ కాలనీ అధ్యక్షులు మరియు అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : వాతావరణంలో వచ్చే మార్పులవల్ల అనేక వ్యాధుల బారినపడే ప్రజలు ఆసారోగ్యానికి గురవుతున్నారని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు. ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని అగర్వాల్ సేవా దళ్ ఇద్రిదివల్ ట్రస్ట్ నిర్వల్ దేవి ఛారిటీ ట్రస్ట్ సంయుక్తంగా ఉచిత మెగా వైద్య శిబిరం మన ప్రాంతంలో నిర్వహిస్తున్నందుకు వారిని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిసర ప్రాంతాలలో ప్రజలు ఇలాంటి ఉచిత వైద్య శిబిరాలను ఉపయోగిచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి బీపీ షూగర్ ఈసీజీ గుండె సంబంధిత అన్ని రకాల వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు ఇవ్వాలని వారిని కోరారు. కార్యక్రమంలో డివిజన్ పరిధిలోని నాయకులు (ప్రేమ్ గౌడ్ రఘువర్దన్ సరికొండ వెంకట్రెడ్డి రాజేష్ తదితరులు స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

మేయర్ మహేందర్ గౌడ్

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : కాలనీలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకుంటే దొంగతనాలు జరగకుండా అరికట్టవచ్చని బండ్లగూడ కార్పొరేషన్ మేయర్ బర్ర మహేందర్ గౌడ్ అన్నారు. ఆదివారం కార్పొరేషన్ పరిధిలోని 18 వార్డు ఓంనగర్ కాలనీ సభ్యులు సమావేశాన్ని ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా కార్పొరేషన్ మేయర్ డిసిపి వెంకట్ రాములు డిప్ పవన్ కుమార్ హాజరయ్యారు. అసోసియేషన్ సభ్యులు కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఒక కెమెరా 100 మంది పోలీసులతో సమానం అని కెమెరాల ఏర్పాటుతోనేరాలను నియంత్రించవచ్చని అన్నారు. డబ్బులు బంగారం విలువైన వస్తువులు ఇంట్లో భద్రపరచకుండా బ్యాంకు లాకర్లో భద్రపరచుకోవడం మంచిదన్నారు.ఊరికి వెళ్లాలి వస్తే స్థానిక పోలీస్ స్టేషన్‌లో అలాగే చుట్టుపక్కల వారికి సమాచారం ఇవ్వాలన్నారు. బిజెఎంసి బిజెపి పార్టీ అధ్యక్షులు గోకరి సురేష్ గౌడ్ ఎస్సి ఖిలీల్ పాషాలాలసీఅధ్యక్షుడు సుదర్శన్అసోసియేషన్ సభ్యులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు కరాటే నేర్చుకోవాలి

రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) ఆత్మరక్షణ కోసం కరాటే ఎంతో దోహదపడుతుందని శంషాబాద్ మున్సిపల్ వైర్ పర్సన్ కోంక సుష్మామహేందర్ అన్నారు.రాక్ టోటోకన్ కరాటే అకాడమీలో బ్లాక్ బెల్ట్ సాధించిన విద్యార్థులను అభినందించిన మున్సిపల్ వైర్ పర్సన్.అనంతరం ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు అన్ని రంగాల్లో రాణించాలన్నారు.రాక్ షోటోకన్ కరాటే అకాడమీ ఫౌండర్ మల్లేష్ మాస్టర్ కిరణ్ కుమార్ శంషాబాద్ ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు కుందేళ్ళ భిక్షపతి ముదిరాజ్ తదితరులు ఉన్నారు.

దశాబ్దాలుగా జరగని అభివృద్ధిని.. మూడేళ్లలో భూమన చేశారు

వైసీపీ యువ నేతలు

తిరుపతి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) తిరుపతి నగర అభివృద్ధి గత పాలక పార్టీల పాలకులు 30 సంవత్సరాలుగా ఎవరు చేయలేనంత అభివృద్ధిని స్థానిక ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి అభివృద్ధి చేస్తూ మూడేళ్లలో ప్రతి ఇంఫ్రాస్ట్రాక్చర్ చరిత్రలో సువర్ణాక్షరాలతో రాసుకునే విధంగా ప్రసిద్ధి చెందారుని, వైసిపి యువ నేతల అజయ్ కుమార్ స్థానిక కార్పొరేటర్లు రామస్వామి వెంకటేశ్వర్లు, నల్లారిబాబు, కుడితి సుబ్రమణ్యం,ఆనంద్ హనుమంత నాయుక్ తిరుత్తని చేబుగోపాల్‌తో కలిసి ప్రెస్ క్లబ్‌లో ఆదివారం మీడియాతో వారు మాట్లాడుతూ యువగళం పేరుతో నారా లోకేష్ పాదయాత్ర లో తిరుపతి అభివృద్ధిని సంబంధించి ఎమ్మెల్యే భూమన కరుణాకర్ రెడ్డి గురించి లోకేష్ విమర్శించి దాన్ని ఖండిస్తూ లోకేష్ పై నిప్పులు చెరిగారు. అభినయ్‌ని మళ్లీ వివేకానందుడిగా భూమన పెంచారని కొనియాడారు. ఆ పెంచకమే నేడు తిరుపతిని ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దడంలో అభినయుకి ఉపయోగ పడుతున్నదని కొనియాడారు.

కేంద్ర ప్రభుత్వ పథకాలను.. ఇంటింటికి తీసుకువెళ్లాలి



రాజేంద్రనగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : రాష్ట్ర ప్రభుత్వ రాజకిరి పాలనకు త్వరలోనే స్వస్తి పలికేందుకు ప్రజలంతా సిద్ధంగా ఉన్నారని అర్బన్ జిల్లా కార్యదర్శి మొండ్ర కోమురయ్య అన్నారు. తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ పిలుపు మేరకు శక్తి కేంద్రం కార్యర్ మీటింగులలో బాగంగా ఆదివారం బృందావన్ కాలనీ శక్తి కేంద్రం ఇంఛార్జి రావుల భాస్కర్ అధ్యక్షులో మైలర్దేవ్పల్లి డివిజన్ పరిధిలోని బృందావన్ కాలనీలో కార్యర్ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కొమురయ్య హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజేంద్రనగర్ లో ఎక్కడ చూసినా సమస్యలు కుప్పలు తేప్పలుగా కనిపిస్తున్నాయని ప్రజా సమస్యలను పట్టించుకోకుండా పాలకులు గాలికి వదిలేసారన్నారు.ప్రజా సమస్యలు పరిష్కారం కావాలంటే బిజెపికి అధికారంలోకి తేవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.బీజేపితోనే ప్రజలకు సమస్యాల పాలన సాధ్యమన్నారు. సమావేశంలో డివిజన్ బిజెపి అధ్యక్షుడు ఆదిత్ జనార్దన్ నవారు మురళీధర్ రెడ్డి బొమ్మరాజా నరసింహరాజు సంతోష్ గౌడ్ వెంకట రమణ మధుసూధన్ రెడ్డి పాండురుగాడన్ కొన్నాకుల బాబు ఉదుతలక్ష్మి గోపాల్ నాయక్ మాజీ రావులవిఠాల్ అరుణ్ కుమార్ సచివ్ పిండే జయరాజు యాదగిరి నరసింహా జానకిరామ్ దాయనంద్ నాయుకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

అభినయ్ ని.. విమర్శించే స్థాయి లేని లోకేష్

తిరుపతి మున్సిపల్ మేయర్ డా.శిరీష

తిరుపతి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) నగర దిమ్మాల్ మేయర్ భూమన అభినయ రెడ్డిని విమర్శించే స్థాయి నీది కాదు లోకేష్ బాబు అని డాక్టర్ శిరీష అన్నారు. స్థానిక ప్రెస్ క్లబ్ లో విలేకరుల సమావేశంలో ఆదివారం మేయర్ మాట్లాడుతూ భూమన అభినయ్ చిన్న వయసులోనే ఈ తిరుపతిలో ఏ ఎం ఎల్ ఏ ఆలోచించని విధంగా పనిచేస్తూ ఈ తిరుపతి రూపురేఖలను మార్చే మాస్టర్ ప్లాన్ రోడ్డును నిర్మించే యజ్ఞాన్ని ఈ రాష్ట్రమంతా చూసి మెచ్చుకుంటున్నారు. ఈ లోకేష్ నాయుడుకు మాత్రం ఎందుకు కనపడలేదు. చివరికి లోకేష్ నాయుడు విడిచి చేసిన స్థలం కూడా ఈ మాస్టర్ ప్లాన్ రోడ్డు పైనదే. తిరుపతిలో ఇద్దరు ఎం ఎల్ ఏ లు అన్నారు. మీ నాన్న ముఖ్యమంత్రి గా వున్నప్పుడు ఒక వార్డు మెంబర్ గా కూడా గెలవని నీవు అధికారాన్ని అడ్డంపెట్టుకొని ఎన్నో అరాచకాలు చేశావు. నీవు మీ నాన్న మీ బంధువులకు, నీ పాలేగాళ్లకు పనులు అప్పచెప్పి కప్పం వసూలు చేశావు. కానీ అభినయ్ డెప్యూటీ మేయర్ గా గెలిచి తన బాధ్యతలో భాగంగా ప్రజలకు నీవు చేస్తుంటే ఎం ఎల్ ఏ అంటున్నావు. సుమారు మూడువేల ఐదు వందల ఎకరాలను వినియోగంలోకి తీసుకొని వచ్చి రెండవ తిరుపతిని ప్రజలకు అందుబాటులోకి తీసుకొని వచ్చారు. భూమన కరుణాకరరెడ్డి స్థానికతను గురించి మాట్లాడే హక్కు మీ కుటుంబానికి లేదు. రేణిగుంట లో పుట్టి

తిరుపతి లో పెరిగి, చదివి, తిరుపతి ప్రజల బాగు కోసం తాపత్రయ పడుతూ, ఎన్నో పోరాటాలు చేస్తూ తుది శ్వాస వరకు ఇక్కడే నివసించే వ్యక్తి కరుణాకర రెడ్డి మీ నాన్న నారాయణ పల్లెలో పుట్టి అక్కడి ప్రజల మన్ననలు పొందలేక కుప్పం పారిపోయిన నాడు. నీవు ఎక్కడ పుట్టినావు, ఎక్కడ పోటీ చేసి ఓడిపోయినావు. మీ మామ బాలకృష్ణ ఎక్కడ పోటీ చేసినారు. మీరు వచ్చే ఎన్నికల్లో ఓడిపోయి కుటుంబం మొత్తం తెలంగాణకు పారిపోయే రోజులు ముందుంది. మా అభినయ్ మీద ఆరోపణలు చేసిన నీవు దమ్ముంటే తిరుపతిలో కార్పొరేటర్ గా నిలబడు మేము రాజీనామా చేసి నిలబడితాము గెలువు చూద్దాం. అభినయ్ ని విమర్శించే ముందర ఒకటికి రెండుసార్లు ఆలోచించు లేకుంటే నీకు తగిన బుద్ధి చెబుతాం.

నేరేడ్మెట్ లో వీధి కుక్కల వీరంగం

మల్కాజిగిరి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) వాణి నగర్, మల్కాజిగిరి, నేరేడ్ మెట్ డివిజన్ పరిధిలోని వీధి కుక్కల బెడద తీవ్రంగా ఉంది. ప్రధానంగా కాకతీయ నగర్, వినోజ్ నగర్‌లో కుక్కల వీరంగం చూస్తుంటే పిల్లలు పెద్దలు భయాందోళనకు గురవుతున్నారు. చిన్నపిల్లలు రోడ్డు మీద నడవాలంటే జంకుతున్నారు. కుక్కలు గుంపుంతో హఠాదిడి రోజు కుక్కకు మరింత పెరిగిపోయింది. బిజెన్ కెనాల్ ల వద్ద కోళ్ల వ్యర్థ పదార్థాలు చేయడంతో కుక్కలు వాటికోసం అక్కడే మకాం ఉంటున్నాయి. సమూహంగా ఏర్పడి రాత్రి పగలు అనే తేడా లేకుండా ప్రధాన రహదారిపైనే సంచరిస్తున్నాయి. ఈ కుక్కలను చూసి స్థానికులు ,పాదచారులు బెంబేలెత్తుతున్నారు. ఇటీవల హైదరాబాదులో కుక్కల దాడిలో ప్రాణాలు కోల్పోయిన చిన్నారి ఉదంతం మెలుగుతో కి వచ్చిన తర్వాత ప్రతి ఒక్కరిని భయం కలిపిస్తోంది. అయినా కుక్కలను నివారించేందుకు సంబంధిత అధికారులు ఎలాంటి చర్యలు చేపట్టక

పోవడంతో స్థానికులు అధికారుల నిద్రజ్ఞాన్ని ఎండకడుతున్నారు. ఒకే చోట 10 నుంచి 20 కుక్కలు గుంపులు గుంపులుగా రోడ్డు పై సంచరిస్తున్నాయి. ఇప్పటికైనా అధికారులు స్పందించి కుక్కలను నివారించేందుకు చర్యలు చేపట్టాలని కాలనీల ప్రజలు కోరుతున్నారు.

గోదాగోకులంలో శ్రీ వైభవేష్టి

- గోకులాన్ని సందర్శించిన మాజి ఎంపి. టిజి.వెంకటేశ్
- విశ్వహిందూ పరిషత్తు జాతీయ సహ కార్యదర్శి వై.రాఘువులు

కర్నూలు, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : కర్నూలు శివారులోని మామిదాలపాడు సమీపంలో వెలసిన శ్రీగోదా గోకులం నందు అరవరోజు శ్రీ వైభవేష్టి కార్యక్రమాన్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పరమహంస పరివ్రాజకాచార్యులు శ్రీశ్రీశ్రీ త్రిదండి అష్టాక్షరీ సంపత్కుమార రామానుజ జీయర్ స్వామి వారి ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆగమ సాంప్రదాయ శ్రీ మద్రాజుల సముద్రాల రమణాచార్యుల స్వామి వారి ఆధ్వర్యంలో యజ్ఞం జరిగినది. ఈ సందర్భంగా స్వామీజీ మాట్లాడుతూ శ్రీవైభవేష్టి చేస్తే సమస్తమైన అభులు కలుగుతాయని వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మాజి ఎంపి.టిజి.వెంకటేశ్ మాట్లాడుతూ గోదాగోకులం కర్నూలు నగరానికి మకుటాయమానంగా నిలిచిందని, అందుకు కృషిచేసిన గోదాగోకులం పరివారాన్ని అభినందించారు. విశ్వహిందూ పరిషత్ జాతీయ సహకార్యదర్శి వై.రాఘువులు మాట్లాడుతూ ధార్మిక శక్తితోనే మహత్తరమైన కార్యాలు సాధింగగలమని అన్నారు.ఈ కార్యక్రమంలో గోదాగోకులం వ్యవస్థాపక ట్రైస్టన్ మారం నాగరాజు గుప్త మేనేజింగ్ ట్రస్టీ పద్మిణి నాగరాజు,వేద పండితులు శ్రీమన్నారాయణా చార్యులు, మాధవాచార్యులు, భగవాన్ ఆచార్యులు, రమేశ్ ఆచార్యులు,రంగనాథాచార్యులు, వంశీకృష్ణ మాచార్యులతో పాటు అనేక మంది బుతిక్కులు పాల్గొన్నారు. ఆఖండ విష్ణు సహస్రనామ పారాయణం గోదాగోకులంలో జరుగుతున్న ఆలయ ప్రతిష్ఠాపన కార్యక్రమంలో భాగంగా అఖిలభారత విష్ణు సహస్రనామ కల్చరల్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉదయం 6 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు శ్రీ విష్ణు సహస్రనామ పారాయణ మహోయజ్ఞం జరిగినది. సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా ఏర్పాటు చేసిన అన్నమాచార్య సంకీర్తనా కార్యక్రమం శ్రోతలను ఎంతగానో అలరించింది. కర్నూలు నగరానికి చెందిన కస్తూరి ప్రసాద్, వై.రమణ ఆధ్వర్యంలో రజనీ కల్యార, ధర్మరాజు శైలజ, ఈశ్వరు శైలజ, కంటకం అనురాధలు పాడిన అన్నమాచార్య సంకీర్తనలు భక్తులను అలరించాయి. ఈ కార్యక్రమంలో తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వాహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి, పాలాది సుబ్రహ్మణ్యం, ఇల్లూరి రామయ్య, బాలసుధాకర్, చిత్రాల వీరయ్య, భూమా కృష్ణ మోహన్, చేముల జనార్దన్, రవిప్రకాష్, లింగం కృష్ణ మోహన్, గోదాగోకులం పరివారంతో పాటు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

సిపిఎస్ రద్దు అయ్యే వరకు పోరాటం

ఎమ్మెల్సీ అభ్యర్థి ఎల్ సి రమణారెడ్డి

తిరుపతి, ఫిబ్రవరి 26 (యదార్థవాది) తూర్పు రాయలసీమ ఉమ్మడి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి అయిన ఎల్ సి రమణారెడ్డి తిరుపతి నందు ఒక ప్రైవేట్ ఫంక్షన్ హాల్ నందు ఉపాధ్యాయుల సమావేశంలో సిపిఎస్ రద్దు అయ్యే వరకు తమ పోరాటాన్ని కొనసాగిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ ప్రభుత్వంలో ఉపాధ్యాయులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రిపర్స్ పీఆర్సీ సకాలంలో వీఏ లు అందక నెల నెలా ఒకటవ తారీఖున జీతం రాక ఉద్యోగస్తులు ,సిపిఎస్ విధానాన్ని రద్దు చేయకపోగా ఇలాంటి సమస్యలతో ఉద్యోగులు చాలా బాధపడుతున్నారని ప్రభుత్వంపై మండిపడ్డారు. నేడు ఉన్నటువంటి పిడిఎఫ్ ఎమ్మెల్సీలు ప్రభుత్వానికి తొత్తులుగా మారి ఉద్యోగుల సమస్యల పట్ల నిర్లక్ష్యంతో వ్యవహరిస్తూ వస్తున్నారు. రాబోయే మార్చి 13వ తారీఖున జరగబోయే ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎలక్షన్లో తనకు మొదటి ప్రాధాన్యత

ఓటు వేసి గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో చిత్తూరు జిల్లా ఉపాధ్యాయుల పచ్చర్ల సుధాకర్ నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు రవన్న్ టీచర్స్ ఫెడ్రేషన్ రాష్ట్ర అధ్యక్షులు, ఉపాధ్యాయ సంఘం ఎస్సి ఎస్టీ అసోసియేషన్ సురేంద్రబాబు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నెరవేరుతుందంటే తో ప్రజలు ఆనందానికి అవధులు లేకుండా పోయాయి, జిల్లా కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల పనులు చురుగ్గా మొదలయ్యాయి, 2023-24 నిధ్యా సంవత్సరం నుండి తరగతులు ప్రారంభించేందుకు జాతీయ వైద్య కమిషన్ అనుమతులు మంజూరు చేసింది,కేంద్రంలో ప్రభుత్వ వైద్య కళాశాల ఏర్పాటుకు అడుగులు పడటం నిర్మాణ పనులు జరుగుతుండడం 70 ఎకరాల సువిశాల విస్తీర్ణంలో చేపట్టిన ఈ కళాశాల నిర్మాణ పనులు రాసున్న ఏడాదికి పూర్తి చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది,అంతేకాకుండా రానున్న విద్య సంవత్సరము నుండి మొదటి సంవత్సరము తరగతులు ప్రారంభించడానికి జాతీయ వైద్యమండలి అనుమతులు ఇచ్చింది. రాష్ట్రంలో కొత్తగా 5 ప్రభుత్వ కళాశాలలకు అనుమతి లభించడం గర్వనీయం, 43 ఏళ్ల తర్వాత తమ కల నెరవేరబోతున్నందుకు ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తూ ఇప్పటివరకు ఆరోగ్యం నిమిత్తం వేరే ప్రాంతాలకు వెళ్లడం జరిగిందని జిపై ఆ పరిస్థితి ఉండబోదని పేర్కొన్నారు, విజయనగరం జిల్లా వైద్యరంగంలో మాతా శకం ప్రారంభం ఐయిందని, ఇప్పుకు తమ స్వప్నం నెరవేరనుందని ఆనందాన్ని వ్యక్తం చేసారు.

కేసీఆర్ అవినీతిపై.. రాజీ లేని పోరాటం: బాల లింగం

ఆల్వల్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ పాలనలో సీఎం కెసిఆర్, మంత్రులు, ఎమ్మెల్యే లు చేస్తున్న, అవినీతిపై రాజీ లేని పోరాటం చేయాలని బీజేపీ సీనియర్ నేత, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాల్ లింగం పిలుపు నిచ్చారు. అల్వాల్ సర్కిల్ మచ్చ బొల్లారంలో ప్రజా గోస బీజేపీ భరోసా నడుద్దేశంతో మచ్చ బొల్లారం ఎంజి నగర్ లో క్లీట్ కార్యర్ మీటింగ్ శక్తి కేంద్రం ఏర్పాటు చేశారు. ఈ శక్తి కేంద్రము ఇన్చార్జిగా శ్రీరాంజీ 364 367 368 బూత్ కమిటీల అధ్యక్షులు శివ ప్రవీణు, నందూ సమాశారంతో క్లీట్ కార్యర్ మీటింగ్ నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన బాల లింగం మాట్లాడుతూ సమస్యలు పరిష్కారం కోసమే బీజేపీ ఆధ్వర్యంలో ప్రజలగోసను బీజేపీ భరోసా కార్యక్రమం చేపట్టామని చెప్పారు. ప్రజల కు భరోసా కల్పించే విధంగా పార్టీ నాయకులు పని చేస్తున్న ట్లు తెలిపారు. ముఖ్యంగా ఎంజీ నగర్ ప్రజలు ఎదుర్కొం టున్న మౌళికులుకుంట ప్రైనేజ్ నుండి వస్తున్న దుర్గంధ వాసన నుండి విముక్తి కోసం పోరాటాలని ఆయన కార్యక్ర రంలు సూచించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా ప్రచార కార్యదర్శి దండుగల లక్ష్మణ్ కుమార్, డివిజన్ అధ్యక్షుడు ప్రకాష్ దొరని, విసయ్ భాస్కర్, తిరుపతి రెడ్డి, గోపి ఆనంద్,బాల్ రెడ్డి, అనిల్ రాజా అజిత్, సాయి,సుజాత, మోయ, కరుణశ్రీ, ప్రతిభ, పద్మిని స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

కార్మికుడి కుటుంబానికి ఆర్థిక సాయం

షాద్ నగర్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) : షాద్ నగర్ నియజకవర్గంలోని కేశంపేట మండల ఇప్పలపల్లి గ్రామానికి చెందిన వీరేందర్ రెడ్డి ప్రమాదంలో మరణించగా మానవతా దృక్పథంతో తెలంగాణ డయాగ్నొస్టిక్ అసోసియేషన్ షాద్ నగర్ శాఖ వారు ముందుకు వచ్చి వారి కుటుంబ సభ్యులకు ఇరవై వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు అరవింద్ కుమార్ షాద్ నగర్ శాఖ ఉపాధ్యక్షులు అమర్ కోట సురేష్ శ్రీనివాస్ ఆశోక్ వీరేందర్ చారి రాజేష్ పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ అసోసియేషన్.. అధ్యక్షులుగా వెంకట్ రెడ్డి

తిరుపతి, ఫిబ్రవరి 26(యదార్థవాది) : స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ ప్రకాశం పంతులు పార్క్ వాకర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులు వెంకటరెడ్డి, అధ్యక్షులు సూతన కమిటీని ఎన్నుకున్నారని కార్యదర్శి జగన్నాథం తెలిపారు. కపిల తీర్థం మార్గంలో ఉన్న మున్సిపల్ పార్క్ లో ఆదివారం సూతనంగా ఎన్నికైన వాకర్స్ అసోసియేషన్ వారు పలువురు వాకర్లను సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా వాకర్ అసోసియేషన్ వారు మాట్లాడుతూ మున్సిపల్ పార్కులో వాకింగ్ చేసేవారి ప్రతి ఒక్క సమస్యను పరిష్కరిస్తామని అలాగే పార్కు అభివృద్ధికి అధికారుల దృష్టికి తీసుకెళ్లి అలాగే ఈ పార్కులో సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దలని ఈ కమిటీ ప్రయత్నిస్తుందని తెలిపారు. తిరుపతి నగర పరిధిలో ఉన్న 11 పార్కులో బంగారుబాట ప్రకాశం పంతులు మున్సిపల్ పార్కు ను అత్యంత అద్భుతంగా ఆధునికరణగా ఈ కమిటీ అధ్యర్యంలో అధికారుల సాయంతో తీర్చిదిద్దతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లక్ష్మయ్య కే వెంకట మని టి దాను జనరల్ సెక్రటరీ కే మురళీకృష్ణ, జాయ్లనెజింగ్ సెక్రటరీ ఎన్ మని కుమార్, టివి.కేశవులు, కార్యదర్శులు గోకీనాథ్ జగన్నాథం, కోశాధికారి కే లక్ష్మీపతి జైపింద్ సెక్రటరీ కే రాజేశ్వర్ కార్యనిర్వాహన సభ్యులు జి.ప్రకాష్ ఆర్ హనుమంతరావు పి.బలరాంరెడ్డి ఎం సత్యనేలు జి.కమలమ్మ, డి.గురునాథం, కె.చేవుప్రసాదం, డి.సుదర్శన వర్మ, ఏ.ప్రభాకర్ శెట్టి, ఎం.ధనపాల్, జి.జె.దేవ్యమ్,ఈశ్వర్ రెడ్డి,కృష్ణ ప్రసాద్,సుబ్బారాయుడు తదితరులు పాల్గొన్నారు.

ట్రాక్టర్ ఢీకొని.. విరిగిన విద్యుత్ స్తంభం

గార్ల, ఫిబ్రవరి 26 (యదార్థవాది) ట్రాక్టర్ ఢీకొని విద్యుత్ స్తంభం విరిగిన ఘటనలో తృటిలో పెనుప్రమాదం తప్పింది. స్థానికుల తెలిపిన వివరాలు ప్రకారం శేరిపురం మర్రిగూడెం గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ ట్రాక్టర్ తో మట్టితోలుతూ అన్లోడ్ చేసి వస్తున్న క్రమంలో గార్ల మండల కేంద్రంలోని స్థానిక మసీదు సెంటర్ సమీపంలో అదివారం సాయంత్రం డ్రైవర్ నిద్రమ్మగాం ట్రాక్టర్ ను నడపడంతో విద్యుత్ స్తంభాన్ని ఢీకొన్నదని ఈ ఘటనలో స్తంభం మధ్యకు విరిగిపడి తీగలు రాసుకోవడంతో స్థానికులు వెంటనే అప్రమత్తమై విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వడంతో విద్యుత్ సరఫరాను నిలిపివేశారు దీంతో పెను ప్రమాదం తప్పింది స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు.

మన కే బాత్ వక్తృత్వ కార్పంటర్లు

రామంతపూర్, ఫిభవరి 26 (యదార్థవాది) దేశ ప్రధాని నరేంద్ర మోడీ మన్ కి బాత్ కార్యక్రమాన్ని అదివారం డివిజన్ అధ్యక్షుడి కార్యాలయంలో వీక్షించడం జరిగినది. కార్యక్రమంలో రామంతపూర్ కార్పొరేటర్ బందారు శ్రీవాణి రామంతపూర్ డివిజ్ డివిజన్ అధ్యక్షుడు బందారు వెంకట్రావు, బిజెపి సీనియర్ నాయకులు ముత్తినేని జగదీష్, సంకారి కుమారస్వామి, తాళ్ల బాలకృష్ణ, పోకల సాయి మత్స్యం, వంగాల సంతోష్ గుప్తా, పోకల మహేష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రధాని మన్మోహన్ సింగ్ చేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు ఏ విధంగా చేరుకవుతున్నాయని వివరించారని పేర్కొన్నారు.

వేములకు ఎమ్మెల్యే శుభా కాంక్షలు

ఉప్పల్ ఫిభవరి 26 (యదార్థవాది) ఉప్పల్ ఎమ్మెల్యే నివాసంలో ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి అదివారం ఉప్పల్ డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు వేముల సంతోష్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా వేముల సంతోష్ రెడ్డి కి ఎమ్మెల్యే శాలువతో సత్కరించి , కేక్ కట్ చేసి శుభిసిలు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర రెడ్డి గరిక సుధాకర్ మేకల ముత్యం రెడ్డి, ఉప్పల్ డివిజన్ నాయకులు నయూబ్ వెంకట్రావు అన్న వెంకటేష్ నేమిల మైసయ్య, టమ్ టమ్ వీరేష్, సత్యపాల్ రెడ్డి, స్వీట్ హౌస్ రాజు, వేముల వెంకటరెడ్డి శ్రీకాంత్ రెడ్డి జహంగీర్ నరేందర్, నాగుల్ భాష ,నంకి మదిరాజ్, శ్రీకాంత్ మల్లేష్, భరత్ రెడ్డి మహిపాల్ రెడ్డి, యాదగిరి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ క్యాలెండర్ ఆవిష్కరణ

పెద్దేరు ఫిభవరి 26 (యదార్థవాది) పెద్దేరు మండలం బునియదిపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు కే.నరేందర్ ఆధ్వర్యంలో అదివారం క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమంలో . కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేష్ సాగర్,మత్స్యకార సంఘం ప్రెసిడెంట్, కురుమన్న, బాలస్వామి, అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

హన్మసాయి నగర్ అభివృద్ధిపై సమీక్ష

ఉప్పల్ ఫిభవరి 26 (యదార్థవాది) హన్మసాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆదివారం జరిగింది. సమావేశంలో హన్మసాయి నగర్ అభివృద్ధి పై సమీక్షించడం జరిగింది. రోడ్డు, స్ట్రీట్ లైట్, డ్రైనేజ్ తదితర సమస్యలను సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లాలని తీర్మానించారు. హన్మసాయి నగర్ నూతన కార్యవర్గాన్ని ఎన్ను కోవాలని తీర్మానించారు. వచ్చే నెల మార్చి ఐదవ తేదీన, హన్మసాయి నగర్ లో నిర్వహించాలని ఏకగ్రీవంగా తీర్మానించారు. ఈ కార్యక్రమంలో హనుమ సాయి నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు కట్టా కృష్ణ రెడ్డి, హనుమంత్ రెడ్డి, బజార్ మురళి కృష్ణ గౌడ్, జక్తందర్ రెడ్డి, బజార్ హరి కృష్ణ గౌడ్, ఎస్ నర్సిమ రెడ్డి, కె. శ్రీనివాస రెడ్డి, కె వెంకట్ రెడ్డి, శ్రీశైలం రెడ్డి, సోమసాని చందు, కె. శ్రీకాంత్, బి నాగరాజు, వి శ్రీనివాస్, బెల్లంకొండ రమేష్, ఎం మనోజ్, పి ప్రవీణ్ కుమార్, బొడిగ శివ, జి శివ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి సాయం

ముస్తాబాద్, ఫిభవరి 26 (యదార్థవాది) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రంలోని నిరుపేద కుటుంబమైన దిటి మల్లయ్య ఇటీవల ప్రమాదవశాత్తు మృతిచెందగా ఆ నిరుపేద కుటుంబానికి అండగా నాయకులు ఆర్థిక సాయం చేయడం జరిగింది. తెలంగాణ రాష్ట్ర రజక సంఘం అధ్యక్షులు అక్కరాజు శ్రీనివాస్ ,జిల్లా అధ్యక్షులు దుబ్బాక రమేష్ ,ఎంపీపీ జనగామ శరత్ రావు కర్ణకోత మిషన్ యజమాని బందారి సత్యయ్య రమేష్ తమ వంతుగా మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల రజక నాయకులు దేవయ్య బాలయ్య, రాములు దీటి బాలయ్య ముస్తాబాద్ రజక యువ యూత్ గౌరవ అధ్యక్షుడు దీటి నర్సింలు, అధ్యక్షుడు దీటి రాజు సబ్బులు ఎల్లయ్య,యాదగిరి,ఎం.రాజు శ్రీకాంత్, టోని తదితరులు పాల్గొన్నారు.

పోలీసుల పేరిట నకిలీ ఆధార్ కార్డుల కలకలం



కొందరు అవస్థలు పడుతున్నారు.

జగనాసుర రక్త చరిత్ర

పుస్తకావిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న గోకవరం మండల టిడిపి నాయకులు

గోకవరం ఫిభవరి 26 (యదార్థవాది) వైయస్ వివేకానంద రెడ్డి హత్య రాష్ట్రంలో సంచలనం రేపుతుంది.2019 మార్చి 15 తెల్లవారు జామున వైయస్ వివేకానంద రెడ్డి హత్య జరిగింది.సుమారు నాలుగు సంవత్సరాల తర్వాత గుండెపోటుకి గొడ్డలివేటుకి మధ్య ఏమి జరిగిందనే విషయాలను సిబిఐ బయటకు తీసి సూత్రధారులను, పాత్రధారుల లిస్ట్ ఫైనల్ చేసింది. రాష్ట్రంలో ఏ మూల చూసినా ఈ హత్య కోసమే చర్చ. ఈ నిజాన్ని ప్రజలకు తెలియజేయడం కోసం ఇందిలోకి జగనాసుర రక్త చరిత్ర అనే కార్యక్రమం రాష్ట్ర తెలుగుదేశం పార్టీ చేపట్టింది.ఇందులో భాగంగా స్థానిక గోకవరంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు బత్తుల సత్తిబాబు ఇంటి వద్ద మండల అధ్యక్షుడు మంగరోలు.రామకృష్ణ ఆధ్వర్యంలో జగనాసుర రక్త చరిత్ర పుస్తక ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మాట్లాడుతూ వైయస్ వివేకానంద రెడ్డి హత్య రాష్ట్రంలో ఒక సంచలనమని, వివేకానంద రెడ్డిని అతి కిరాతంగా దారుణ హత్య చేసి గుండె పోటుగా చిత్రీకరించి ప్రజలను నమ్మించారని అన్నారు.వివేకా కూతురు సునీతారెడ్డి సమయానికి రాకపోయి ఉంటే చివరకు పోస్టుమార్టం కూడా జరిగేది కాదని, ఇంత దారుణమైన హత్య రక్షష మరకలను చెరిపి,రాష్ట్ర ప్రజల ముందు గొర్లలి వేటును గుండెపోటుగా చిత్రీకరించారని ఇది చాలా దారుణమైన సంఘటనని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ రామంతో పాటు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర రైతు విభాగం అధికార ప్రతినిధి ఉంగారా. రాయి, నియోజకవర్గ సమన్వయ వాణిజ్య కమిటీ కన్వీనర్ బత్తుల. సత్తిబాబు,జిల్లా డాక్టర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు పాలూరి.బోసుబాబు,రాష్ట్ర ఎస్ సి సెల్ కార్యదర్శి గునిపే.భరత్, టౌన్ ప్రెసిడెంట్ పోసిన. ప్రసాద్,నలబుహారాజా.కోన. శివనాయుడు,మేడిశెట్టి. వీరబాబు,మిండి. నరేంధ్ర,గంటిపూడి. శ్రీధర్, నాగు,మాటపర్తి. ఆనంద్,జక్కుల.చిన్నిబొల్లపు. చంటి, పిసోసే. అభిషేక్, వడ్లపాటి. పవన్ తదితరులు పాల్గొన్నారు.

పెందుర్తిని సాగనంపండి లేదా టిడిపి నుండి వెళ్లిపోతా : బర్ల

కొరుకొండ ఫిభవరి 26 (యదార్థవాది) పెందుర్తి వెంకటేష్ ను పార్టీ నుండి సస్పెండ్ చేయాలి లేదంటే పార్టీ నుండి బయటకు వెళ్ళిపోతాను అంటున్న తెలుగుదేశం పార్టీ టీసీ నేత తూర్పుగోదావరి జిల్లా టీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బర్ల బాబురావు పరోక్షంగా సూచించిన శంకర్ అన్నారు. వెంకటేష్ ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు బంపాసవర్గాలకు గృహ అవసరాలు తీర్చడంలో వైఫల్యం చెందాడు అనాడు తెలుగుదేశం పార్టీ జెండాలు మంజూరు చేస్తూ ఉంటే రాజానగరం నియోజకవర్గంలో ఒక్క ఇల్లు కూడా తీసుకురాని ఘనత నాటి ఎమ్మెల్యే పెందుర్తి వెంకటేష్ ది అని మరియు ఎస్సి కార్పొరేషన్ ద్వారా వచ్చిన ప్రోక్లెయిన్ టిప్పర్లు లారీలు కాస్తు ట్రాక్టర్లు ఇలా అనేక వాహనాలను అసలైన లబ్ధిదారులకు కాకుండా తన నివాసములకు ఇచ్చి దళితులను మోసం చేశాడు అని బాబురావు ఆరోపించారు, టీసీ రుణాలు ఇప్పించడంలో తీవ్ర నిర్లక్ష్యం. అలాగే నన్నయ యూనివర్సిటీలో ఉద్యోగాలు స్థానికులకు కాకుండా బయట నారికి లక్షల్లో అమ్ముకున్న ఘనత నాటి ఎమ్మెల్యేగా ఉన్న వెంకటేష్ కి దక్కుతుంది అన్నారు. కనీసం పేదవాడి వృద్ధిగత మరుగుదొడ్డ మంజూరుకు రెండు సంవత్సరాలు పట్టేరంటే పెందుర్తి ప్రజల పట్ల ఎంత నిర్లక్ష్యంగా ఉన్నాడో దీన్ని బట్టి అర్థమవుతోంది. ఈ నిర్లక్ష్యాన్ని పరిలిపెట్టి ప్రజల సంక్షేమం కోసం కృషి చేయాలని పెందుర్తి వెంకటేష్ బర్ల అడినందుకు నాడు టీసీ నాయకుడిపై అక్రమ క్రిమినల్ కేసులు పెట్టి వేధించాడు నేడు అధికారం పోయేక రాజానగరం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే సీటుకు బర్ల బాబురావు అనే నేను అడుపన్నున్నాడని సుపారి ఇచ్చి హత్య చేయాలని కుట్ర పన్నాడు. సిత్యం ప్రజలతో మమేకమై ప్రజా సమస్యలపై అధికార పార్టీతో ఒంటరిగా యుద్ధం చేస్తున్న బర్లకు మాజీ ఎమ్మెల్యేగా మద్దతు ఇవ్వకు పోగా, తిరిగి కుట్రలు చేస్తున్నాడు. అంతేకాకుండా పార్టీలో అనేక పదవులు అనుభవించిన లేక అనుభవిస్తున్న వారు ఎవ్వరూ అధికార పార్టీని పల్లెత్తు మాట అనడం లేదు. కారణం ఏదైనా కానివ్వు కానీ తెలుగుదేశం పార్టీ పై అభిమానంతో ప్రాణాలకు తెగించి పనిచేస్తున్న టీసీ నాయకుడిని నన్ను హత్య చేయాలను కోవడం అత్యంత సీరమైన చర్య కాబట్టి తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పెందుర్తి వెంకటేష్ ని పార్టీ నుండి బహిష్కరించి బంపాసవర్గాల మనోభావాలు కాపాడాలని తెలుగుదేశం పార్టీ టీసీ నేత బర్ల బాబురావు కోరారు

శ్రీరంగపట్నంలో కళాకారులకు సొంత భవనం

ఎమ్మెల్యే జక్కంపూడి రాజా

కొరుకొండ ఫిభవరి 26 (యదార్థవాది) కళాకారులను ప్రోత్సహించడంలో తమ ప్రభుత్వం ఎప్పుడు ముందంజలో ఉంటుందని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, రాజానగరం ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అన్నారు. కొరుకొండ మండలం శ్రీరంగపట్నం గ్రామంలో ఆదివారం జరిగిన శ్రీ పోతులూరి వీర బ్రహ్మంధరస్వామి రథోత్సవంలో ఎమ్మెల్యే రాజా ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వందేళ్ల చరిత్ర కలిగిన ఈ పుణ్య కార్యక్రమంలో పాల్గొనే అవకాశం లభించడం ఎంతో అదృష్టంగా భావిస్తున్నానన్నారు. ఇబేవల ఏకాశ జిల్లా లో ఒక కార్యక్రమానికి హాజరై, తిరిగి వచ్చా కు సమీపంలో రోడ్డు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన, తీవ్రంగా గాయపడిన శ్రీరంగ పట్నం కళాకారుల పరిస్థితిని ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లానని తెలిపారు. మానవతా దృక్పథంతో చనిపోయిన నారి కుటుంబాలకు రూ.2 లక్షల పంపిణి, తీవ్రంగా గాయపడిన వారికి రూ. లక్ష పంతున ఆర్థిక సాయం అందించడానికి ముఖ్య మంత్రి అంగీకరించారని రాజా తెలిపారు. త్వరలోనే వారికి ఆర్థిక సాయం అందిస్తామన్నారు. అలాగే శ్రీరంగపట్నం లోని పంచాయతీ నేతల సహకారంతో కళాకారుల సౌకర్యార్థం ఒక భవనం నిర్మించనున్నట్లు ఎమ్మెల్యే రాజా తెలిపారు. త్వరలోనే స్థలాన్ని గుర్తించి, భవనం నిర్మాణానికి రూ.10లక్షలు ప్రభుత్వం కేటాయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగపట్నం సర్పంచ్ మద్దాల రమణ సూరెట్టి భద్రం, సూరెట్టి అప్పలస్వామి, కోయిదాల నానాజీ,వి ఎల్ వి శివ అత్తిలి రామప్రసాద్ తనకాల నూకరాజు తదితరులు పాల్గొన్నారు

మంత్రి సహకారంతోనే అభివృద్ధి

అంగన్వాడీ కోసం జల్సర్ వాసుల వినతి

పసలపూడివీస్.ఫిభవరి 26(యదార్థవాది) జల్సర్ మున్సిపల్ అభివృద్ధి విద్యా శాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఈనే సాధ్యమని టీఆర్ఎస్ సీనియర్ నాయకులు కట్టెల రాములు, నాగభూషణం అన్నారు. అదివారం కాలీ వాసులతో కలిసి సబితా ఇంద్రారెడ్డి నివాసానికి తరలి వెళ్లారు.మంత్రిని కలిసి జల్ పల్లి మున్సిపల్ పరిధిలోని సబితా ఇంద్రారెడ్డి కాలీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరారు. అంగన్వాడి సెంటర్ ఏర్పాటు చేసి చిన్నారులకు, బాలింతలకు,గర్భిణీ లకు పౌష్టికాహారం అందించాలని వారు మంత్రిని కోరారు.ఈ కార్యక్రమంలో టీఆర్ఎస్ నాయకులు శంకర్,కుమార్ కాలనీవాసులు పాల్గొన్నారు.

శంకరమఠంలో... కూచిపూడి నృత్య ప్రదర్శన

విద్యానగర్ ఫిభవరి 26 (యదార్థవాది) శ్రీ శృంగేరి శంకర్ మఠంశ్రీ ఆకాంక్ష చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ పరిష్టా నృత్య కళా భారతి అకాడమీ చిన్నారులచే కూచిపూడి నృత్య ప్రదర్శన రమణీయంగా సాగింది.చిన్నారులు తమ నృత్యములతో ప్రేక్షకులకు ఎంతో ఆహ్లాదాన్ని కలిగించారు.ముఖ్య అతిధిగా విచ్చేసిన దా. ఎమ్మెస్ గౌడ్ విజయ లక్ష్మి దంపతులు చిన్నారులకు జ్ఞాపికలను అంద చేశారు.వారు మాట్లాడుతూ చిన్నారులకు మన సంస్కృతి సంప్రదాయాలను తెలియచేస్తున్నందుకు తల్లి తండ్రులను అభినందించారు.నాట్య గురువు దశరధ ఆధ్వర్యంలో చినాయక కౌశిమ్.జనుకు శ్లోం.రాజశ్రీ శ్లోం,భస్మోం జలి మొదలైన నృత్యాలను గీతిక,శుభకరి శాస్త్ర అద్భుతంగా ప్రదర్శించారు. దా.లక్ష్మారాజు నిర్మల ప్రశంసా పత్రాలను అందచేశారు.ఈ కార్యక్రమంలో రమశ్రీ,మోహన కృష్ణ తదితరులు పాల్గొన్నారు. సంస్త అధ్యక్షురాలు పాలపర్తి సంధ్యా రాణి శ్రీ శృంగేరి శంకర్ మఠం వారికి కృజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

కొలిమిగుండ్ల, ఫిభవరి 26, (యదార్థవాది) కొలిమిగుండ్ల మండల కేంద్రంలో ఉన్న కన్యాశ్రా పాఠశాల ఎదుట, లారీ బైకును ఢీకొనగా, రోడ్డు ప్రమాదంలో తెలుగు కిషోర్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుని స్వగ్రామం అవుకు మండలం, కునుకుంట్ల గ్రామానికి చెందిన తెలుగు కిశోర్ గా పోలీసులు గుర్తించారు. విషయం తెలుసుకున్న గ్రామ టిడిపి నాయకుడు, గూడాల ప్రతాపరెడ్డి సంఘటన స్థలానికి చేరుకొని రోడ్డు ప్రమాద సంఘటన గురించి ఆయన వివరాలు అడిగి తెలుసుకున, మృతుని కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. రోడ్డు ప్రమాద సంఘటన స్థలం వద్ద మృతుని బంధువులు కుటుంబ సభ్యులు, పెద్ద ఎత్తున చేరుకుని ఒక్కగా నొక్క కొడుకు రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో మృతుని కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరుగా విలపించారు. కొలిమిగుండ్ల పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్త చేస్తున్నారు.

బుడ్రాయి గూడెం లో త్రాగు నీటి తిప్పలు

చింతూరు ఫిభవరి 26 (యదార్థవాది) అల్లూరి సీతారామరాజు జిల్లా, చింతూరు మండలం, బుర్రాయిగూడెం (పలేల్ గుంపు) గ్రామంలో ప్రజలు త్రాగు నీరు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారు. పలుమార్లు ప్రజా ప్రతినిధులకు చెప్పినప్పటికీ ఎవరు పటించుకోవడంలేదని స్థానికులు వాపోయారు. అలాగే ఈ సమస్యలను దృష్టిలో పెట్టుకొని, మండల అధ్యక్షులు బల్లా చిన్నారెడ్డి మాట్లాడుతూ ఈ సమస్యను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. పరిష్కారం చేయలేని పక్షాన పెద్ద ఎత్తున నిరసన తెలియ జేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం అధ్యక్షులు బల్లా చిన్నారెడ్డి మండల యూత్ కార్యదర్శి శీలం తమ్మయ్య , శ్యామల రాముడు , గొర్రె సత్యనారాయణ , మహిళ మోనులు తదితరులు పాల్గొన్నారు.

ముస్లిం స్మశాన వాటికలలో సదుపాయాల కోసం ఎమ్మెల్యేకు వినతి

ఉప్పల్, ఫిబ్రవరి 26 (యదార్థవాది) ముస్లింల పవిత్ర మాసం రంజాన్ ఉపవాస దీక్షలు నమిపిస్తున్న నేపథ్యంలో ఉప్పల్ ముస్లిం మైనారిటీ సృజన వాటిక మౌలిక సదుపాయాల మెరుగు పరిచి ఏర్పాట్లు చేయాలని కోరుతూ ఉప్పల్ బిఆర్ఎస్ మైనారిటీ నాయకులు ఇర్ఫాన్ ఖాన్ ఆధ్వర్యంలో ఆదివారం మజీద్ కమిటీ, మత పెద్దలతో కలిసి ఉప్పల్ ఎమ్మెల్యే బేతి సుభాష్ రెడ్డి ని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అంద జేశారు. ఈ సందర్భంగా ఇర్ఫాన్ ఖాన్ మాట్లాడుతూ సృజన వాటికలో రాత్రి పూట జహిరాత్ కార్యక్రమం నిమిత్తం చేసుకునే విరంగా కాలిస్తన హైమాస్ట్ దీపాలు, ఎప్పటికీ అప్పుడు శుభ్రపరిచేలా జెనెరేటర్ ఏర్పాటు చేయాలి అందుబాటులో ఉండేవిధంగా చూడాలని వినతి పత్రం అందజే సినట్లు తెలిపారు. దీనికి ఎమ్మెల్యే సుభాష్ రెడ్డి సానుకూలంగ స్పందించి కావాల్సిన మౌలిక సదుపాయల విషయం లో ఏర్పాటు అయ్యే విధంగా చూస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు జనంపల్లి వెంకటేశ్వర్ రెడ్డి , ముస్లిం మైనార్టీ ప్రతినిధులు నికంరర్, యూసీఫ్నూర్, అల్తాఫ్,వీరభద్రగడ్డ మస్జీద్ – ఏ – నూర్ కమిటీ సభ్యులు, ఉప్పల్ మైనారిటీ సోదరులు మత పెద్దలు పాల్గొన్నారు.

దుద్దెడలో హెచ్ఐవి పరీక్షలు

కొండపాక ఫిబ్రవరి 26(యదార్థవాది) ఈరోజు సిద్దిపేట జిల్లా దుద్దేడ గ్రామం లో స్కోప్ సన్నంద సంస్థ ఆధ్వర్యంలో లో హెచ్ ఐ వి అవేర్నెస్ ప్రోగ్రామ్ లో భాగంగా గ్రామం లో 20.సంవత్సరాల నుండి 45.సంవత్సరాల వరకు ఉన్న యువతకు ప్రజలకు టెస్ట్ లు చేసిందరు జరిగింది. ఈ సమావేశం లో సర్పంచ్ మహేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రపంచాన్ని ఐయ ఐరంతులకు గురిచేస్తున్న వ్యాధి హెచ్. ఐ వి వ్యాధి. ఈ వ్యాధి వచ్చిన వారికి ప్రభుత్వం నుండి ఏ. ఆర్. టి మెడిసిన్స్ కూడా ఉంటాయి. యువత ముందుకు వచ్చి టెస్ట్ చేసించుకోవాలి అన్నారు. ఆరోగ్యమే మహాభాగ్యం అని పెద్దలు చెప్పారు.ప్రతి వ్యక్తి పౌష్టిక ఆహారం తినాలి.ఆరోగ్యవంతంగా ఉండాలి.అప్పుడే సమాజానికి దేశానికి అందరం ఆదర్శ పంతులం అన్నారు.మన తోటి సేహితులు ఎవరైనా అనారోగ్యం తో బాధపడుతున్న వ్యుడు వారిని మనం గుర్తించి దగ్గర్లో ఉన్న హాస్పిటల్ లో చేర్పించి ఆరోగ్యం ఆరోగ్యం కాపాడాలి అన్నారు.ఈ.సమావేశం లో మాజీ ఉప్పు సర్పంచ్ మిర్జా శివ కుమార్ మాజీ శ్రీనివాస్ గౌడ్.దయ్యాల బాల్ నర్సు .ఆక్కుల మల్లేశం అంగాన్ వాడి కేంద్రం శోభారాణి .కనక లక్ష్మి.ఆశ సుధారా లింక్ వర్కర్ మంజుల సిద్దిపేట జిల్లా స్కోప్ సంస్థ సూపర్వైజర్ సత్యనారాయణ.పాల్గొన్నారు.

పేద కుటుంబానికి సింగిరెడ్డి సాయం 50 వేలు



బోడుప్పల్ ఫిబ్రవరి 26(యదార్థవాది) బోడుప్పల్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో నివసిస్తున్న బోడుప్పల్ మున్సిపల్ కార్యాలయంలో అటెండర్ గా ఉద్యోగం చేస్తుంది.అంబేద్కర్ విగ్రహం వద్ద గతంలో రోడ్డు పక్కనలో తన ఇద్దరు కోల్పోయి తీవ్ర ఆర్థిక ఇబ్బందులతో రజని, కుటుంబం రోడ్డున పడింది.ఈ సంఘటన చూసి చలించిన బోడుప్పల్ ఖదర డివిజన్ కార్పొరేటర్ సింగిరెడ్డి పద్మా రెడ్డి మానవత హృదయంతో కొత్త రజని .కుటుంబానికి యభై వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.భవిష్యత్తులో రజని, కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా రజని మాట్లాడుతూ. భర్తను కోల్పోయి రోడ్డు పన్నీర్లలో ఉన్న ఇల్లు కోలిపోయాను, ప్రభుత్వం ఇచ్చిన స్థలంలో ఇల్లు నిర్మాణం కోసం ప్రభుత్వం సహాయం చేయాలని బోడుప్పల్ పెద్దమనుషులు ప్రతి ఒక్కరు సహాయం చేయాలని అనారోగ్యంతో చిన్న ఉద్యోగం చేస్తూ కుటుంబాన్ని పోషిస్తున్నానని, తమపై దాతృత్వంతో సహాయం చేసిన సింగిరెడ్డి పద్మా రెడ్డికి, ఎప్పటికి రుణపడి ఉంటామని తెలిపారు.

దేవాలయ అభివృద్ధికి ఐదు కోట్లు మంజూరు

అడ్డగూడూరు జడ్పిటిసి శ్రీరాములు జ్యోతి

అడ్డగూడూరు ఫిబ్రవరి 26 (యదార్థవాది) శ్రీ యోగనందా లక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి 5 కోట్ల నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ కి ఆసెంబ్లీలో ఈ ప్రస్తావన గురించి మాట్లాడి తుంగతుర్తి అభివృద్ధికి పాటుపడిన శాసనసభ్యులు డాక్టర్ గాదరి కిషోర్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపిన జడ్పిటిసి శ్రీరాములు జ్యోతి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర శాసనసభలో 2023–24 ఆర్థిక సంవత్సర వార్షిక బడ్జెట్ సమావేశాల్లో భాగంగా కేసీఆర్ ఎమ్మెల్యే డా.గాదరి కిశోర్ కుమార్ వినతి మేరకు శ్రీశ్రీశ్రీ యోగనందా లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయ అభివృద్ధికి ఐదు కోట్ల నిధులు మంజూరు చేశారు, ఆలయ అభివృద్ధికి అవసరమైన నిధులు మంజూరు చేసిన సీఎం కేసీఆర్ సహకరించిన మంత్రులు అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి , గంటకండ్ల జగదీష్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఎన్నికల ప్రచారానికి భత్తుల శ్రీకారం

కోదుకొండ ఫిబ్రవరి 26 (యదార్థవాది) రాజానగరం మండలం, కొండగుంటూరు గ్రామంలో రాజానగరం నియోజకవర్గ జనసేన నాయకులు బత్తుల బలరామకృష్ణ , వెంకటలక్ష్మి దంపతులకు కొండగుంటూరు గ్రామంలో అపూర్వ స్వాగతం పలికిన జనసైనికులు. జనసైనికుల సమక్షంలో ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతూ గ్రామ ఇలవేల్పు దుర్గాదేవి గుడిలో కొబ్బరి కాయ కొట్టి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. జనం కోసం జనసేన మహా పాదయాత్రలో భాగంగా మరో నూతన అంశాన్ని జోడిస్తూ గ్రామంలోని ఆడపడుచులకు బొట్టు పెడుతూ ఈసారి జనసేన పార్టీకి ఓటు వేసి,అధినేత పవన్ కళ్యాణ్ కి ఒక అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. కొండగుంటూరు గ్రామంలో ప్రతి ఇంటికి వెళ్లి మహిళలకు బొట్టు పెట్టి, ఒక నూతన డోర్ స్టిక్కర్, ఒక కీచైన్, ఒక పాకెట్ బ్యాక్, ఒక కరపత్రం ఇచ్చి, ఓటును అభ్యర్థించిన బత్తుల వెంకటలక్ష్మి, పీర మహిళలు. ఈ సందర్భంగా బత్తుల బలరామ కృష్ణ గ్రామస్తులతో మాట్లాడుతూ వనరికి ఏ కష్టం వచ్చినా సదా అందుబాటులో ఉంటాను, రాజానగరం నియోజకవర్గ అభివృద్ధి కోసం ఓ స్పృహిత సేవకుడిగా మీకు సేవలు చేస్తానని భరోసా కల్పించారు. ఈసారి సమక్షంగా అందరూ మాట్లాడుతూ తమ పాలన కొనసాగిస్తున్న వైసీపీ ప్రభుత్వాన్ని గద్దించండి, మార్చు కోసం గాజు గ్లాస్ గుర్తుపై ఓటు వేసి, జనసేన పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని, పవన్ కళ్యాణ్ నాయకత్వంలోనే రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. నియోజవర్గం జనసేన పార్టీ గెలుపు కోసం జకనుంచి రాత్రింబవళ్లు ఎనలేని కృషి చేయడానికి నాతోపాటు జనసైనికులు అందరూ సిద్ధంగా ఉంటారని, నియోజకవర్గ అభివృద్ధి కోసం జనసేన పార్టీని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని గ్రామంలోని పెద్దలకు,యువకులకు విజ్ఞప్తి చేశారు. గ్రామంలో మహిళల విశేష ఆదరణతో ముందుకు సాగిన ఈ కార్యక్రమంలో పీరమహేశ్వరులు, నియోజకవర్గంలోని సీనియర్ నాయకులు, కొండ గుంటూరు గ్రామ జనశ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గిరిజన సంఘం రాష్ట్ర మహా సభలు

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్ల సభ్యులు బండ

ముసుగోడు, ఫిబ్రవరి 26(యదార్థవాది) మార్చి ఒకటి, రెండు మూడో తేదీలలో మిర్యాలగూడలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శివర్ల సభ్యులు బండ శ్రీశైలం అన్నారు.ఆదివారం గట్టుప్పల్ మండల కేంద్రంలో సిపిఎం మండల కమిటీ సమావేశం బొట్టు శివకుమార్ అధ్యక్షతన సమావేశం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజనుల హక్కుల కోసం గిరిజన ప్రయోజనాల కోసం జరిగే బహిరంగ సభకు గిరిజనులు పోరాట స్ఫూర్తి కావాలని వారు అన్నారు.హనుమాన్ పేట పై ఓవర్ బ్రిడ్జి నుండి రవీంద్ర భారతి వరకు భారీ ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు,మధ్యాహ్నం రెండు గంటలకు రవీంద్ర భారతి గ్రౌండ్ లో బహిరంగ సభ జరుగుతుందనివారు తెలిపారు. ఈ బహిరంగ సభకుమాజీ ఎంపీ బృందా కారత్,సిపిఎం రాష్ట్ర కార్యదర్శిత మ్మినేని వీరభద్రంమాజీ ఎమ్మెల్యేవరుపుల్ సీతారాములు, ఆ సంఘం రాష్ట్ర అధ్యక్ష , కార్యదర్శులు దర్శానాయక్, జీ.రాంచ్ నాయక్ తదితరులు హాజరవుతున్నారనివారు తెలిపారు.మిర్యాలగూడ జరిగే బహిరంగ సభకు అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొని జయప్రదం చేయాలనివారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కర్నాటి మల్లేశం, బొట్టు శివకుమార్, కక్కుమారు నాగేష్ ఓర్సు సలిత అచ్చిన శ్రీనివాసులు దొట్టి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తును గెలిపించండి

ఎచ్చర్ల ఎమ్మెల్యే గొర్లి కిరణ్ కుమార్

శ్రీకాకుళం,ఫిబ్రవరి26 (యదార్థవాది) స్థానిక సంస్థల వైఎస్ఆర్సీపీ పార్టీ ఎమ్మెల్సీ నర్తు రామారావును అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఎచ్చర్ల ఎమ్మెల్యే గొర్లి కిరణ్ కుమార్ కోరారు. ఎచ్చర్ల నియోజకవర్గం రణస్థలం మండలం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ఆదివారం జరిగిన ఎచ్చర్ల నియోజకవర్గం వైసార్సీ కాంగ్రెస్ పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడుతు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి ఆశీస్సులతో బలోపేత వర్గాలకు చెందిన నర్తు రామారావు స్థానిక సంస్థల వైసార్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీలో నిలిపారని తెలిపారు. ఎచ్చర్ల నియోజకవర్గ పరిధిలో నాలుగు మండలాల ఎంపీటీసీలు,జడ్పిటిసిలు అందరూ సంఘర్షణగా మద్దతు తెలిపి మంచి మెజార్టీతో గెలిపించాలని పార్టీ శ్రేణులను కోరారు. ఎమ్మెల్సీ అభ్యర్థి నర్తు రామారావు మాట్లాడుతూ ఎచ్చర్ల నియోజకవర్గం లో అందరూ ఎంపీటీసీలు,జడ్పిటిసిలు,నన్ను ఓటు వేసి గెలిపించి జగనన్నకు గిఫ్ట్ గా అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో రణస్థలం,బూనేరు,జి.సిగడాం మండలం ఎంపీపీ ప్రతినిధులు పిన్నింటి సాయికుమార్ రొక్కం బాలకృష్ణ,మీసాల వెంకటరమణ,జడ్పీటీసీలు, జడ్పీటీసీ ప్రతినిధులు టొంపల నీలకంఠం,మీసాల నీలంరావు, కాయల రమణ,బల్లాట జనార్దన్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు మహాంతి పెద్ద రామునాయుడు,డన్నాన రాజి నాయుడు,జరుగళ్ల శంకరరావు,బూరాడ వెంకటరమణ జే.సి.యస్ ఇంచార్జ్ లు చిల్ల వెంకటరెడ్డి,మీసాల శ్రీనివాసరావు దోల వెంకటరమణ వైస్ ఎంపీపీలు, ప్రతినిధులు రాయిపురెడ్డి బుజ్జిమైలపల్లి కామరాజు,లుకలాపు శ్రీనివాసరావు అబసున నారాయణరెడ్డి,బెంద రామారావు,తోలేటి వెంకట రావు,మీసాల రాంబాబు, పురం,సిగడాం పాక్స్ చైర్మన్ల సనపల నారాయణ రావు,ఎర్రేని ప్రకాష్, నాయుకులు మురళీధర్ బాబా,దేవెళ్ల తిమసతిరావు,రణస్థలం మండలం సర్పంచుఎంపీటీసీలు సంఘం అధ్యక్షులు రెడ్డి విశ్వేశ్వర రావు,మహాంతి చిన్న రామునాయుడు,ఎచ్చర్ల నియోజకవర్గం సర్పంచ్లు,ఎంపీటీసీలు,గ్రామ సరిపాలయం కన్వీనర్లు,వైసార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు,నేజులు,గృహ సారథులు తదితరులు పాల్గొన్నారు.

ఆత్మహత్యకు కారకుడైన సైఫ్ ను కఠినంగా శిక్షించాలి

ర్యాగింగ్ నిరోధక చట్టాలను పకడ్బందీగా అమలు చేయాలి
గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరినాయక్

గార్ల ఫిబ్రవరి 26 (యదార్థవాది) వరంగల్ కాకతీయ మెడికల్ కాలేజీలో జూనియర్ విద్యార్థిపై ర్యాగింగ్ కు పాల్పడ్డ సీనియర్ విద్యార్థి సైఫ్ ను ర్యాగింగ్ నిరోధక చట్టం కింద వెంటనే శిక్షించాలని నిర్లక్ష్యం వహించిన ప్రిన్సిపల్ పైన చర్యలు తీసుకోవాలని గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరి నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం గార్ల మండల కేంద్రంలో తెలంగాణ గిరిజన సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజన సంఘం జిల్లా నాయకులు భూక్య హరి నాయక్ మాట్లాడుతూ కేఎంసీలో పీజీ మొదటి సంవత్సరం చదువుతున్న ప్రీతి అనే విద్యార్థిని వేధింపులకు గురి చేస్తూ సీనియర్ విద్యార్థులు తీవ్రమైన చిత్త హింసలకు పాల్పడ్డారని తీవ్ర మనస్తాపానికి గురైన జూనియర్ విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసుకునే విరంగా ఇబ్బందులకు గురి చేశారని అన్నారు. ఇలాంటి చర్యలకు పనేసే పాల్పడుతున్నా సీనియర్ విద్యార్థులకు ప్రిన్సిపల్ ర్యాగింగ్ చట్టాలపై అవగాహన కల్పించడంలేదని కనీసం వారిని హెచ్చరించే ప్రయత్నం చేయలేదని పేర్కొన్నారు. నిర్లక్ష్యంగా వ్యవహరించిన ప్రిన్సిపల్ పై చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్రంలో పరుగనా ర్యాగింగ్ ఘటనలు పెరిగిపోతున్నాయని. ర్యాగింగ్ రక్కసిని ఎదుర్కొనేందుకు పక్కాగా చట్టాలను అమలు చేయాలని అన్నారు. అన్ని విద్యాసంస్థల్లో ర్యాగింగ్ చట్టాలపై నిరంతరం అవగాహన సదస్సులు నిర్వహించి విద్యార్థులకు అవగాహన కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా

కొత్త పెన్షన్ విధానం రద్దు చేయాలి

మజ్దూర్ యూనియన్ సెక్రటరీ రవీందర్ డిమాండ్

డోర్నకల్ ఫిబ్రవరి 26 (యదార్థవాది) కేంద్ర ప్రభుత్వం అవలంబిస్తున్న నూతన పెన్షన్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని సౌత్ సెంట్రల్ మజ్దూర్ యూనియన్ సెక్రెటరీ రవీందర్, డిమాండ్ చేశారు. ఆదివారం రైల్వే జంక్షన్ పరిధిలోని మజ్దూర్ యూనియన్ కార్యాలయంలో రవీందర్ మాట్లాడుతూ ఉద్యోగులు రెట్రింటే మెరిట్స్ని పేర్ రెట్రో ఉంచి తర్వాతా వచ్చిన మార్పుల మేరకు పింఛన్ నిర్ణయించే విధానం విశాంత ఉద్యోగుల పాలిట శాపమైందని రవీందర్ అభిప్రాయపడ్డారు. పాత పింఛన్ విధానాన్ని రద్దు చేసి కొత్త పింఛన్ విధానాన్ని అమలు చేయడంతో ఉద్యోగులు తీవ్రంగా నష్ట పోతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్,ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ లు నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయాలని పోరాడుతున్నట్లు వెల్లడించారు.కొత్త విధానంతో ఉద్యోగులు సాంఘిక భద్రత కరువైందన్నారు.నేషనల్ జాయింట్ కౌన్సిల్ ఆఫ్ యాక్షన్ పిలుపు మేరకు డా.కామ్రేడ్ శంకరావు,శ్రీనివాసరావు ఆధ్వర్యంలో రైల్వే ఉద్యోగులను స్సుయంగా కలిసి పోరాటం ఉధృతం చేస్తున్నట్లు తెలిపారు.సోమవారం డోర్నకల్ లో జరగనున్న సింహ గర్జనకు సికింద్రాబాద్ డివిజన్,ఆల్ ఇండియా రైల్వే ఫెడరేషన్ స్కూలిస్ట్ పాల్గొనబన్నారు.కార్యక్రమంలో ఆసిస్టెంట్ డివిజనల్ సెక్రటరీ ఎస్.కె భాజా బాబా, నవజేవన్, యూనియన్ తదితరులు పాల్గొన్నారు.

జీవివి ఆధ్వర్యంలో నిరంతరం మెడికల్ క్యాంపు

కాప్రా ఫిబ్రవరి 26.(యదార్థవాది) జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిరంతరం నిర్వహించరు అభినందనీయమన సేన్ వాటర్, సేఫ్ వాటర్ ఫౌండేషన్, ఫౌండర్ పద్మా అన్నారు. ఆదివారం కాప్రా సర్కిల్ లోని చర్లపల్లి డివిజన్ చక్రిపురం చౌరస్తాలోని చక్రి విద్యానికేతన్ హై స్కూల్ లో జరిగిన జన విజ్ఞాన మెడికల్ క్యాంపుకు ముఖ్యఅతిథిగా హాజర్తై సేఫ్ వాటర్, సేఫ్ వాటర్ ఫౌండేషన్, ఫౌండర్ పద్మా జన విజ్ఞాన వేదిక, కాప్రా, కీసర, మల్కాజిగిరి మండలాల కమిటీల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెడికల్ క్యాంపును ప్రారంభించారు. గత 82 నెలలుగా బిపి షుగర్ బాధితులకు మెడికల్ క్యాంపును నిరంతరంగా నిర్వహించరు అభినందనీయమని అన్నారు. వివిధ రంగాల్లో పనిచేస్తున్న వారు, ప్రభుత్వ సంస్థల పని చేస్తూ రిటైర్డ్ అయిన వారు స్వచ్ఛందంగా వాలంటీగా పని చేయరు అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.శ్రీనివాస్,మేనేజర్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు పి.నాగరాజు, ఉపాధ్యక్షులు త్రనజ్ కుమార్, మెడికల్ క్యాంపు అర్గనైజర్ కర్ణకర్ రెడ్డి, డాక్టర్ రమణ, హెల్త్ అవ్ డాక్టర్ విద్యాసాగర్, జయరాజ్, వాలంటీర్లు సోమయ్య, చారి, దుర్గాచారి, శేషు, నాగేశ్వరరావు, వెంకటరమణ, శివ ప్రసాద్, శివ శంకర్ రెడ్డి, బసవ పుణ్యయ్య, సంజన తదితరులు పాల్గొన్నారు.

ముఖ్యమంత్రి సహాయ నిధి పంపిణీ

కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత

కీసర ఫిబ్రవరి26, (యదార్థవాది) దమ్మాయిగూడ మున్సిపాలిటీ పరిధి రెండవ వార్డు రాజీవ్ గృహకల్పన కాలనీ లోని నివసిస్తున్న రమేష్ కు అనారోగ్యం రిత్యా ప్రైవేట్ హాస్పిటల్లో చికిత్స పొందుతున్న విషయం తెలుసుకున్న స్థానిక కౌన్సిలర్ నాగాయపల్లి సుజాత పరామర్శించిన అనంతరం స్థానిక ఎమ్మెల్యే కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డి సహకారంతో సీఎం రిలీఫ్ ఫండ్ నుంచి 60 వేల రూపాయల లబ్ధిదారునికి అందజేయరం జరిగింది. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు మాట్లాడుతూ కార్మిక శాఖ మంత్రి చామకూర మల్లారెడ్డికి అలాగే కౌన్సిలర్ కు కృతజ్ఞతలు తెలిపజేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ, టిఆర్ఎస్ పార్టీ అధికార ప్రతినిధి నాగాయపల్లి శ్రీనివాస్ పాల్గొన్నారు.

అమ్మవారికి తాళిబొట్టు అందజేత

నాగారం,ఫిబ్రవరి26,(యదార్థవాది) ఈసిఎఎల్ వాస్తవ్యులు శ చిల్లా నాగేశ్వర రావు -వనంత లక్ష్మి దంపతులు అదివారం నాగారం మున్సిపల్ పరిధిలో ఉన్న వల్లి అమ్మవారికి, దేవసేన అమ్మవారికి ఖరీదైన బంగారు తాళిబొట్టును సమర్పించారు. అమ్మ వారికి స్థానిక కౌన్సిలర్ మందిరెడ్డి వెంకటరెడ్డి సమక్షంలో అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం కార్యవర్గం వారిని ప్రత్యేకంగా అభినందించి వారికి, వారి కుటుంబానికి ఆ పరమేశ్వరుడు అనుగ్రహంతో ఆయురారోగ్యాలతో కాపాడాలని కోరారు.

వధూవరులను ఆశీర్వదించిన నేతలు

అడ్గగూడూరు ఫిబ్రవరి 26 (యదార్థవాది) అడ్గగుడూరు మండల పరిధిలోని వెల్లేవి గ్రామానికి చెందిన టీఆర్ఎస్ నాయకులు దిలుకూరి మహేష్ కైలాస ల వివాహానికి టిఆర్ఎస్ మండలాల నాయకులు పిల్లి సుందర్ హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.

PRINTER, PUBLISHER, EDITOR AND OWNER, BINGI SATHAIAH YAADHARTHAVAADHI TELUGU DAILY, Printed at MEGHA Printers, H.No.11-52, Indira Nagar, Siddipet - 502 103. E-mail: yaadharthavaadhi@gmail.com
TEL TEL No.: 02022 # 11-52, INDRA NAGAR, PRASHANTH NAGAR, SIDDIPET - 502 103. PUBLISHED FROM: HO # 1-3-183/40/46/29, GANDHI NAGAR, HYDERABAD - 500 080.